


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 13-8-2025 పేజీలు: 23
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం








# దామా భూ దాష్టికం!

- కబ్జాల్లో భూ బకాసురుడు..!
- హత్యలు,కబ్జాల్లో సిద్ధహస్తుడు..!
- అధికారులను బెదిరించడం లో బరితెగింపు.!
- సర్కార్ భూమి మింగేయడంతో తహశీల్దార్ యాక్షన్
- తహసిల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు..
- గేదెల రాజు హత్య కేసులో కూడా దామా కీలక నిందితుడు
- వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో నేరాలలో సూత్రధారి..!
- ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో బిగిసిన ఉచ్చు


7వ పేజీలో










# నాటుసారా మత్తులో నర్సీపట్నం!

- విచ్చలవిడిగా విక్రయాలు..
- మామూళ్లు మత్తులో అధికారులు
- కేసులు నిల్ .. సెటిల్మెంట్లు ఫుల్..!
- గ్రామీణ ప్రాంతాల్లో ఏరులై పారుతున్న నాటు సారా
- పక్కా సమాచారం ఉన్న పట్టించుకోని అధికారులు
- నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో ఎక్కడికక్కడ విక్రయాలు
- నాటు సారా తాగి ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు
- దీర్ఘకాలిక రోగాలతో మంచాన పడుతున్న బాధితులు
- నాటు సారా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా లేదంటున్న అధికారులు
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే నాటుసారా, గంజాయి రవాణా పెరిగింది అంటున్న ప్రతిపక్ష పార్టీ నేతలు


2వ పేజీలో




### స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందిస్తూ
# మాతృభూమి రుణం తీర్చుకుందాం
### హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో పిలుపునిచ్చిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** భావితరాల్లో భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందిద్దామని, భారతమాత ముద్దుబిడ్డలుగా మాతృభూమి రుణం తీర్చుకుందామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. దేశం కోసం అహర్నిశలూ శ్రమించి, స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్దామని (తరువాయి 2వ పేజీలో)

# నాటుసారా మత్తులో నర్సీపట్నం!

(నర్సీపట్నం, ఆగస్టు12, మేజర్ న్యూస్)

ఒకప్పుడు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామాలకే పరిమితమైన నాటుసారా ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ లభిస్తున్నది. కొద్దిపాటి పెట్టుబడితో అధిక ఆదాయం వస్తుండడంతో పలువురు సారా తయారీ, అమ్మకాలను ఉపాధిగా ఎంచుకున్నారు. ఎక్సైజ్, ఎస్ఈబీ, సివిల్ పోలీసులు దాడులు చేస్తే... సులువుగా తప్పించుకునే ప్రదేశాల్లో బట్టీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కొండవాలు అటవీ ప్రాంతాలు, మామిడి, జీడిమామిడి, సరుగుడు, నీలగిరి తోటల్లో బట్టీలు ఏర్పాటుచేసి రేయింబవళ్లు సారా కాస్తున్నారు. ఇక్కడి నుంచి ప్యాకెట్లు, సీసాలు, క్యాన్లలో ఇతర ప్రదేశాలకు రవాణా చేస్తున్నారు. పలువురు యువకులు సారా తయారీ, అమ్మకాలను ఉపాధిగా మార్చుకున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

### ఏరులై పారుతున్న నాటు సారా..!

గ్రామాల్లో నాటు సారాకు బానిసలై ఎంతోమంది కుటుంబాలు దిక్కులేని పరిస్థితుల్ల కొట్టుమిట్టాడుతున్నారు. పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కల్తీ సారా తాగి ప్రాణాలు కోల్పోతున్న యువకులకు అధికారులు నాటు సారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు వరుసగా నిర్వహిస్తున్నారు. నాటు సారా నిర్మూలన , గంజాయి అరికట్టడం కోసం పోలీస్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ద్వారా అధికారులు ఆదేశాలతో గ్రామాల్లోని విద్యాసంస్థల్లోనూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇంత చేస్తున్న సరే గ్రామీణ ప్రాంతాలలో నాటు సారా విచ్చలవిడిగా అక్కడకక్కడ అమ్మకాలు జరుగుతుండడం పట్ల

నర్సీపట్నం ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకున్నట్లు కనిపించట్లేదు. మామూళ్ళు మత్తులో డిపార్ట్మెంట్ ఉండటం వలన తూతు మంత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. నాటు సారా విక్రయించేవారు వద్ద నుంచి భారీగా భారీగా వసూళ్లు చేసుకుంటున్నారు.

### పోలీస్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పూర్తిగా విఫలం..!!

పోలీస్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పూర్తిగా విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు నాటుసారా బట్టిల నిర్వహణ నుంచి అలాగే వాటిని విక్రయించే వారి వద్ద నుంచి నెల మామూళ్లు వసూలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. గంజాయి స్మగ్లర్లతో కుమ్మక్కై అడ్డగోలు సంపాదనకు అలవాటు పడ్డట్లు గుసగుసలు వినబడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ గ్రామాల్లో నాయకులు ఒత్తిడితో కొద్దిపాటి కేసులు నమోదు చేస్తున్నారు. అప్పగించిన కేసులు ద్వారా సెటిల్మెంటులకు ప్రాధాన్యత ఇస్తూ అడ్డగోలుగా ప్రజల వద్ద నుంచి మామూలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. గంజాయి అరికట్టాల్సిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కేసులు నమోదులో ఎందుకు వెనుకబడి ఉందో అర్థం కావట్లేదు. ఉన్నతాధికారులు దృష్టి పెడితే తప్ప ఈ వ్యవహారం కు అడ్డుకట్ట పడదని పలువురు అంటున్నారు.

### గంజాయి స్మగ్లర్లపై మెతక వైఖరి..

ఒకపక్క నాటు సారా నియంత్రించడంలో విఫలమవుతున్న అధికారులు మరోపక్క గంజాయి స్మగ్లర్ల పట్ల మెతక వైఖరి ప్రదర్శిస్తూ ఉండటంతో జిల్లాలో గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదులు వచ్చినప్పటికీ కూడా అటువైపుగా కన్నెత్తి చూడకుండా వారు దొరకలేదని కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. పోలీసులు విరివిగా గంజయి రవాణా, నాటు సారా అరికట్టడానికి ఎంతో








శ్రమిస్తుంటే ఎక్సైజ్ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజల వద్ద నుండి అడ్డగోలుగా మామూళ్లు వసూలు చేసుకుంటూ దర్జాగా కాలక్షేపము చేస్తున్నట్లు తెలుస్తుంది.

### నాటు సారా నిర్వాహకులకు ఎక్సేంజ్ శాఖ సహకారం ?..

ఎక్సైజ్ శాఖ ప్రోత్సాహంతో గ్రామాల్లో, పట్టణంలో ఎక్కడ చూసినా నాటు సారా ఏరులై పారుతుంది. గంజాయి రవాణాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రోత్సాహం అందిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఇన్ఫర్మేషన్ ఇచ్చి కేసులు నమోదుకు సహకరిస్తున్న ప్రజలకు చుక్కలు చూపిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజలు ఎంతో రిస్క్ తీసుకొని కేసులు ఇన్ఫర్మేషన్ ఇస్తే నాటు సారా విక్రయదారులతో కుమ్మక్కై సెటిల్మెంటల్ చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీరి ద్వారా తమకు వచ్చే ఆదాయాన్ని వదులుకోకుండా ఉండేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులే నాటు సారా అలాగే గంజాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి . తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు , ఏసీబీ అధికారులు వీరు చేస్తున్న లంచాల బాగోతంపై నిఘా పెట్టి నిగ్గు తేల్చి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని పరువు కోరుతున్నారు.

### నామమాత్రపు కేసులు..

ఈ విషయమై ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ ను సూర్య దినపత్రిక ప్రతినిధి వివరణ కోరగా గంజాయి రవాణా జరుగుతున్నట్లు ఇన్ఫర్మేషన్ ఉన్నప్పటికీ వెళ్లేటప్పటికీ ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వ్యక్తి స్పందించటం లేదని తెలిపారు. నాటు సారా గంజాయి కేసులు నమోదు నామమాత్రంగా ఉన్నాయని అడగగా నాటు సారా ఎక్కడ లేదనివార్తలు రాయవద్దని బదులిచ్చారు. నర్సీపట్నం గ్రామీణ ప్రాంతాలలో దొరుకుతూ ఉంటే అసలు ఇక్కడ ఎటువంటి నాటుసారే లేదని ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ తెలియజేయడం విశేషం.

### నాటు సారా తో ప్రాణాలు పోగొట్టుకుంటున్న ప్రజలు..

నాటు సారాతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సారా తయారీ, విక్రయాలు ఎక్కడికక్కడ పెరిగాయని ప్రతిపక్ష పార్టీ నేతలు చెబుతున్నారు. రాజకీయ నేతల కనుసన్నల్లోనే గ్రామాల్లో సారా తయారీ కుటీర పరిశ్రమగా మారి చాలా మంది కోట్లకు పడిగెత్తిన వారు ఉన్నారని అంటున్నారు. ఈ నాటు సారా తాగడం వల్ల ప్రతి నిత్యం పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది బక్కచికి పనులు చేయలేని దుస్థితికి రావడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని చెబుతున్నారు. దీనిని గుర్తించి కూటమి ప్రభుత్వం నాటు సారాను పూర్తిగా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### 90 శాతం అమ్మకాలు గ్రామాల్లోనే..

గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలు అడ్డూఅదుపు లేకుండా సాగుతున్నాయి. నియంత్రణ శాఖలు దాడులు జరుపుతున్నప్పటికీ తయారీదారులు ఖాతరు చేయడం లేదు. ఒక సారాబట్టీని ధ్వంసం చేస్తే...మరుసటిరోజుకల్లా మూడు బట్టీలు ఏర్పాటవుతున్నాయి. పోలీసు కేసులు, అరెస్టులను సారా తయారీదారులు లెక్కచేయడం లేదు. జిల్లాలో దాదాపు సగం పంచాయతీల్లో నాటుసారా తయారుచేస్తుండగా, 90 శాతం గ్రామాల్లో అమ్మకాలు జరుగుతున్నట్టు పోలీసులు, ఎస్ఈబీ, ఎక్సైజ్ శాఖ దాడులు, నమోదైన కేసులను బట్టి తెలుస్తోంది. గ్రామాల్లో ప్రభుత్వ మద్యం కంటే నాటుసారా అమ్మకాలే ఎక్కువగా జరుగుతున్నట్లు పలువురు చెబుతున్నారు.

### వివిధ ప్రాంతాలలో సారా బట్టీల నిర్వహణ..

ఒకప్పుడు జిల్లాలోని, ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామాలకే పరిమితమైన నాటుసారా ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ లభిస్తున్నది. కొద్దిపాటి పెట్టుబడితో అధిక ఆదాయం వస్తుండడంతో పలువురు సారా తయారీ, అమ్మకాలను ఉపాధిగా ఎంచుకున్నారు. ఎక్సైజ్, ఎస్ఈబీ, సివిల్ పోలీసులు దాడులు చేస్తే... సులువుగా తప్పించుకునే ప్రదేశాల్లో బట్టీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కొండవాలు, అటవీ ప్రాంతాలు, మామిడి, జీడిమామిడి, సరుగుడు, నీలగిరి తోటల్లో బట్టీలు ఏర్పాటుచేసి రేయింబవళ్లు సారా కాస్తున్నారు. ఇక్కడి నుంచి ప్యాకెట్లు, సీసాలు, క్యాన్లలో ఇతర ప్రదేశాలకు రవాణా చేస్తున్నారు. పలువురు యువకులు సారా తయారీ, అమ్మకాలను ఉపాధిగా మార్చుకున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

### పలురకాల వ్యాధుల బారిన పడే ప్రమాదం..

నాటుసారా తయారీలో నల్లబెల్లం, అమ్మోనియా, తెల్లతుమ్మ, కుళ్లిన పండ్లు వంటివి ఉపయోగిస్తారు. కొన్నిచోట్ల మత్తు,కిక్కు కోసం అల్ఫాజోలం, డైజోఫాం మాత్రలు, బ్యాటరీల పౌడర్ కలుపుతున్నారు. ఇటువంటి వాటితో తయారుచేసిన నాటుసారా సేవించే వారు మూత్రపిండాలు, జీర్ణకోశం, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడతారని, త్వరగా నరాల బలహీనతకు గురవుతారని వైద్యులు చెబుతున్నారు. నాదస్వరకూ దూరంగా ఉండటం మంచిదని తెలియజేస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## మాతృభూమి రుణం తీర్చుకుందాం

పిలుపునిచ్చారు. ఈ నెల 8వ తేదీ నుంచి జరుగుతున్న హర్ ఘర్ తిరంగా ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక బీచ్ రోడ్డులో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హర్ ఘర్ షెడ్యూల్ లో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ క్రమంలో యూసీడీ, ఐసీడీఎస్, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ వస్త్ర ప్రదరశన మేళాను తిలకించారు. అక్కడ ప్రదర్శనలో ఉంచిన వివిధ వస్తువులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు గాను ఈ రోజు తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించామని గుర్తు చేశారు. “ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా భాగస్వామ్యమైన సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బెటాలియన్ల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. భారత పౌరులుగా మనందరం దేశానికి తిరిగివ్వాల్సింది చాలా ఉంది. కలెక్టర్



పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ విద్యార్థులు థింసా నృత్యం చేయగా, గాజువాకకు చెందిన విద్యార్థులు భరతనాట్యం ఆడారు. దేశభక్తి గీతాలకు ప్రదర్శనలు ఇస్తూ చూపరుల్లో జాతీయ భావాన్ని పెంపొందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, బెటాలియన్ కమాండెంట్ భగత్ సింగ్, 198, 234 బెటాలియన్లకు చెందిన ఇతర అధికారుల, సిబ్బంది, డివిజనల్ పీఆర్వో డి. నారాయణరావు, ఏవీ సూపర్ వైజర్ వెంకటరావు, ఏఈ రామకృష్ణ, టూరిజం అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











## తమ భూములను తమకే అప్పగించాలి

### ఏ శిరసపల్లి రైతులు



**సబ్బవరం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** అవసరమైతే ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉందని ఈ విషయమై రైతులు గుర్తు ఎరగాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు ,ఈ మేరకు మంగళవారం సబ్బవరం లో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన రైతులతో భేటీ అయ్యారు, ఈ మేరకు సుమారు 400 మంది రైతులు తమ స్వాధీనంలో గల భూములను ప్రభుత్వం అన్యాయంగాతీసుకుంటుందని గత 60 సంవత్సరాలుగా ఇదే భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ(బ్రతుకుతున్నామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాము రోడ్డున పడే అవకాశం ఉందని అదే జరిగితే ఆత్మహత్యలే మాకు శరణ్యం అని ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని న్యాయం చేయాలని ఎమ్మెల్యేని కోరారు, దీంతో స్పందించిన ఎమ్మెల్యే వివింఆర్డిఏ చైర్మన్ కు జిల్లా కలెక్టర్కు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేసి రైతులకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా వారి భూములు స్వాధీనం చేసుకుంటానని చెప్పడం అన్యాయమని ఈ విషయమై ఉనగాలోచన చేయాలని అవసరమైతే రైతులతో అధికారులు కూర్చొని మాట్లాడే అవకాశం కల్పించాలని ఆయన కోరారు, దీంతో స్పందించిన అధికారులు కొంత సమయాన్ని అడిగినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేయడంతో రైతులకు తాను న్యాయం చేస్తానని సర్ది చెప్పి పంపించి వేశారు ,దీంతో రైతులు జనసేన కార్యాలయం నుండి వెన్నుతిరి గారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాడి కన్నం నాయుడు, దొడ్డి ప్రకాష్, బలిరెడ్డి అప్పారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కరీ కనకరాజు, బంతికోల పద్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కొండ గ్రావెల్ తరలింపు...

### అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**అచ్యుతాపురం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం నరేంద్రపురం గ్రామంలో కొండను తవ్వుతూ భారీగా గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. అనుమతులు లేకుండా కొండ తవ్వకాలు జరిగి, టిప్పర్లు రాత్రింబవళ్ళు తిరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు మాత్రం మౌనం పాటిస్తుండడం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఇది కేవలం అక్రమ తవ్వకమే కాదు పక్కనే నివసిస్తున్న ప్రజల ప్రాణాలకే ముప్పుగా మారింది. వర్షాలు పడే సీజన్ దగ్గర పడుతున్న తరుణంలో కొండపై నుంచి రాళ్లు జారి పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, కొండ అంచు ఇల్లులు అనుకొని ఉండటంతో ఇంటి యజమానులు భద్రతపై పెద్ద ప్రశ్నార్థకమే నెలకొంది. అని ప్రజలు ఆవేదనగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు లో తవ్వలేని కొండలను కోటమీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం రోజుల్లోనే కొండలు లేకుండా పిండి అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదనతో రగిలిపోతున్నారు.గ్రామస్తులు ఇప్పటివరకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం తమను ఆగ్రహానికి గురిచేసిందని చెబుతున్నారు. "పాపం కొండలే కాదు, ప్రజల సహనమే కూడా నెమ్మదిగా విరుగుతోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తవ్వకాలను ఆపకపోతే, పెద్ద స్థాయిలో నిరసనలు చేయాల్సిందేనని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## వినాయక నిమజ్జనోత్సవ ప్రదేశాలను పరిశీలించిన జోనల్ కమిషనర్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలకు నిమజ్జనోత్సవ కార్యక్రమాలకు ఏ ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని జోనల్ కమిషనర్ చక్రవర్తి అన్నారు. మంగళవారం వినాయక నిమజ్జన కమిటీ సభ్యులతో వినాయక ఘాటును సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ చేయాల్సిన ఏర్పాట్లను గతంలో కంటే మెరుగా చేపడతామని దీవించి తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ఘాట్ ని పరిశీలించిన వారిలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, కమిటీ సభ్యులు ఆడారి కుమార స్వామి కమిటీ నాయకులు,మరియు జీవీఎంసీ అన్ని విభాగాల అధికారులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ శానిటేషన్ విభాగం మరియు కమిటీ ప్రతినిధులు వేగి కార్తీక్ వనం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పిండి వంటలతో నైవేద్యం



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన కొట్నీ వీధి లో వెలిసిన మరిడి మాంబ అమ్మవారి ఈనెల 14 న పండగ మహోత్సవాలను భాగంగా మంగళవారం ఆలయ చుట్టుపక్కల అన్ని వీధుల్లో మహిళలు వివిధ రకాల పిండివంటలు తయారుచేసి అమ్మవారి వారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి సారీ ఊరేగింపు ఘనంగా జరిగింది.అమ్మవారి సారె ఊరేగింపు ఆలయ పాలకమండ సభ్యులు ప్రారంభించారు.కొట్నీ వీధి, మల్ల వీధి,పెద్దవీధి ,తాకాశి వీధి,భీముని గుమ్మం ,నాయి బ్రాహ్మణ వీధిగా, సర్వవారవీధి, కొణతాల వారి వీధి, లక్ష్మీనారాయణ నగర్ లో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో .ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్నీ పూర్ణచంద్రరావు హరినాథ్ (సిల్క్ ) , 84 వార్డ్ టిడిపి ఇన్చార్జ్ తలారి లక్ష్మీప్రసాద్,కోట్నీరామకృష్ణ ధర్మకర్తలుగా ఇలాపు శ్రీనివాసరావు, నగిరెడ్డి మధు, మారిశెట్టి సాయి, గొర్లి రవణమ్మ, ఇల్లపు జయశంకర్ , కోట్నీఅయ్యన్న దొర, కొట్నీ రాంబాబు. కోరుకొండ అప్పలసూరి, కోట్నీసూరిబాబు, కోట్నీ వీధిపంచాయతీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ ఎం ఇ భవనంలో పారిశ్రామికవేత్తలతో పి-4 సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన హెూం మంత్రి అనిత
- పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ..
- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,పారిశ్రామికవేత్తలు

**అచ్యుతాపురం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పేదరికం లేకుండా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఇప్పటికే చాలా మంది ముందుకు వస్తున్నారు. పేదరికం నిర్మూలనలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఎన్డీయే ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు కూడా ఒక భాగమే. పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడ్డారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే ఎన్నో త్యాగాలు చెయ్యాలి. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించండి. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలు సకాలంలో జీతాలు ఇవ్వలేదు. టి ఏ డి ఏ కూడా గత ప్రభుత్వంలో లేవు. ఎన్డీయే ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీకే జీతాలు ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా,అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.ఎన్డీయే ప్రభుత్వంలో అనేక భవనాలు నిర్మిస్తున్నాం.



ఎలమంచిలి నియోజవర్గం సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదరికం నిర్మూలనలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరం.ఎన్డీయే ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు కూడా ఒక భాగమే.పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది.గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడ్డారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే ఎన్నో త్యాగాలు చెయ్యాలి. రాష్ట్రంలో ఎలమంచిలి నియోజకవర్గం అభివృద్ధి లో మొదటి స్థానం లో ఉండేలా మనందరం కలిసి స్నేహభావం తో పనీ చేయాలనీ కంపెనీ యాజమాన్యం సహకరించాలని ఆయన..విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు కంపెనీ యాజమాన్యం తదిరులు పాల్గొన్నారు....

### కిత్తయ్య చెరువులో వేసిన విద్యుత్తు స్తంభాలను

## తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**కశింకోట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండలంలోని గొబ్బూరు పంచాయతీ పరిధిలో గల కెత్తయ్య చెరువులో అనుమతులు లేకుండా భారీ వేసిన విద్యుత్తు స్తంభాలను తొలగించాలని గొబ్బూరు కు చెందిన బుద్ధ వెంకటరమణ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. తాళ్లపాలెం వద్ద నిర్మాణం జరుగుతున్న నాగర్జున సిమెంట్ కంపెనీకి నాలుగు భారీ విద్యుత్ స్తంభాలు కెత్తయ్య చెరువులో వేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు. దీనివలన చెరువు ఆక్రమితకు గురైందని, ఆయ కట్ట రైతులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుపై ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫిర్యాదు చేసిన విద్యుత్ స్తంభాలు వేశారని పేర్కొన్నారు. అక్రమంగా వేసిన భారీ విద్యుత్ లైన్లు తొలగించాలని బుద్ధ వెంకటరమణ అధికారులకు ఫిర్యాదు చేశారు.

### భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# అవినీతి ప్రకంపనలు

- గుట్టుచప్పుడుగా రికార్డుల మార్చే ముఠా
- గజానికో రేటు.. ఎకరాలపై వేటు
- రెవెన్యూ రికార్డుల మాయాజాలంపై పెదవి విప్పని అధికారులు



**భోగాపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాకతో భూముల ధరలకు అమాంతంగా రెక్కలు వచ్చాయి. గజం స్థలం కూడా రూ.లక్షల్లో పలకడంతో ఇటు రెవెన్యూ, అటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిత్యం భూ యజమానుల తాకిడి కనిపిస్తుంది. ఇదేంటి భూ యజమానులు అని అంటున్నారనే ప్రశ్న వచ్చే ముందు ఒక్కసారి ఆలోచించండి. భూమి వారసత్వ సంపదగా వస్తున్నా.. గత కొన్నేళ్లుగా అనుభవంలో ఉన్నా.. దస్త్రాలు మాత్రం యజమాని పేరు మీద లేవు.. కాసులకు అమ్ముడుపోయిన యంత్రాంగం ఉన్నంతవరకు భూ యజమాని పేరు మీద దస్త్రాలు ఉండవు. ఎందుకంటే భూములకు ఎప్పుడైతే రెక్కలొచ్చాయో అప్పుడే మనకు తెలియకుండా వారసత్వ సంపదను దోచుకెళ్లే ముఠా భోగాపురంలో తిష్ట వేసింది. అడిగే నాథుడు లేడు.. ప్రశ్నించే పౌరుషం కూడా కనిపించలేదు.. తప్పంతా ఎక్కడ జరుగుతుందంటే గత కొంతకాలం క్రితమే రెవెన్యూ రికార్డులు జిరాక్స్ సెంటర్ లోనూ, కిల్లి బడ్డీల్లోనూ దర్శనమిచ్చినప్పుడే అవన్నీ మారిపోయాయి. ఎఫ్.సి.ఓ లో ఒకరి పేరు ఉంటే అడంగల్ లో మరొకరి పేరు, ఈసీలో మరో పేరు.. ఆన్లైన్లో చెక్ చేస్తే వీటికి పొంతన కుదరదు..

గత ఏడాదిలో రావాడకు చెందిన సుమారు 50మంది రైతులు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి ముట్టడించిన సంగతి అందరికీ తెలిసిందే. సుమారు 7 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములను రాత్రికి రాత్రే దొంగ రికార్డులు సృష్టించి వేరే వ్యక్తుల పేర్లకు మారాయి. దీనిపై రైతులంతా ఆగ్రహం వ్యక్తం చేసి సబ్ రిజిస్టర్ పై దండెత్తి వచ్చారు. దీంతో 24 గంటల్లోనే ఇదే కార్యాలయంలోనే సమస్య పరిష్కారమైంది. దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ తో పాటు, సిబిఐ సిఐడి అధికారులు సైతం విచారణ చేపట్టి ఇలాంటి కేసులు మరికొన్ని గుర్తించారు. ఇటీవల గూడెపువలసకు చెందిన భూములకు సంబంధించి రికార్డుల మాయాజాలం రిజిస్టర్ కార్యాలయంలోనే జరిగిందంటూ కొందరు బహిరంగంగానే వాదించారు. దీనిపై విచారణ కొనసాగిస్తూ ఉండగానే, చాకివలస ప్రాంతానికి చెందిన ఓ రైతు తమ భూములకు సంబంధించి వేరే వ్యక్తుల పేర్లు ఆన్లైన్లో చూపిస్తున్నాయంటూ లబోదిబోమన్నాడు. దీనికంతటికి కారణం రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతే నని పలు విమర్శలు సైతం గుప్పంటున్నాయి. ఇటు రెవెన్యూ కి, రిజిస్టర్ కార్యాలయాలకు అనుసంధానంగా ఉన్న రెవిన్యూ సిబ్బందే ఇవన్నీ చేస్తున్నారంటూ అప్పటి విజిలెన్స్ ఎంక్వయిరీలో తేటతెల్లమైంది. పరిస్థితులు తారుమారు కాకముందే భూహక్కుదారులు వారి రికార్డులను పరిశీలించి అవసరమైతే తక్షణమే సరి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ




**నెల్లిమర్ల, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** విద్యార్థుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని చైర్ పర్సన్ బంగారు సరోజిని అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నెల్లిమర్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నులిపురుగు మాత్రలను విద్యార్థినులకు వేశారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందిస్తోందన్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, నాయకులు బంగారు శంకరరావు, పాఠశాల హెచ్ ఎం, పాల్గొన్నారు.




## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఐకమత్యంతో మెలగాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఐకమత్యంతో మెలగాలని అపుస్మా జిల్లా కమిటీ పేర్కొన్నారు. అపుస్మా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నెల్లిమర్లలోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్లలో నెల్లిమర్ల నియోజకవర్గంలోని ప్రయివేటు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులకు మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రయివేటు పాఠశాలల సంఘం నెల్లిమర్ల నియోజకవర్గ అధ్యక్షులు వసాది సూరిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అపుస్మా జిల్లా కమిటీ సభ్యులు కృష్ణాజి (గురజాడ పబ్లిక్ స్కూల్) మధు (పోర్ట్ సిటీ స్కూల్) శ్రీనివాస్ (డాక్టర్ బీసెంట్ స్కూల్) రమేష్ ( వశిష్ట స్కూల్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఒకే మాటపై ఐక్యంగా ఉండి సమస్యలను సమిష్టిగా పరిష్కరించాలని సూచించారు. ప్రయివేటు పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా జిల్లా, రాష్ట్ర కమిటీలకు తెలియజేయాలని చెప్పారు. సమావేశంలో నెల్లిమర్ల నియోజకవర్గ ప్రయివేటు విద్యా సంస్థల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## తెర్లాంలో హర్ ఘర్ తిరంగాపై భారీ ర్యాలీ




**తెర్లాం, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా ప్రచార కార్యక్రమం పై తెర్లాం లో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయి అధికారులు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఎంపీడీవో రేగి రాంబాబు ఎస్ఐ సాగర్ బాబు మండల విద్యాశాఖ అధికారి జె. త్రినాధ రావు వారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జాతీయ జెండాను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లేందుకు స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులం మతం ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకు వెళ్లేందుకు సహకరించాలని వారు సూచించారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఆస్వాదించే జాతి పతాకాన్ని యావత్ ప్రపంచం అంతట విస్తరిల్లాల మారి మోగిపోయేలా ప్రచారం చేయాలని వారంతా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరితోపాటు మండల పరిషత్ రెవెన్యూ వెలుగు స్త్రీ శిశు సంక్షేమం ఉపాధి పోలీస్ శాఖలకు సంబంధించి అధికార అనాధికారులతో పాటు సచివాలయం ఉద్యోగులు అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొత్సవానివలసలో నేమాస్త్రంపై రైతులకు అవగాహన



**బాడంగి, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** మండలంలోని ముగడ క్లస్టర్‌కు చెందిన బొత్సవాని వలస గ్రామంలో మంగళవారం రైతు బొత్స శంకర్‌రావు పొలంలో 200 లీటర్ల నేమాస్త్రాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో తయారు చేసి రైతులకు అవగాహన కల్పించారు ఒక్క ఎకరా వరి పొలానికి 200 లీటర్లు సరిపడే ఈ నేమాస్త్రాన్ని రైతులు మొదటి దశలో పిచికారీ చేయాలని సూచించారు. రసం పీల్చే పురుగుల నివారణలో ఇది ఎంతో ప్రయోజనకరమని ఆయన వివరించారు కావునా రైతులంతా సేంద్రియ విధానాల్లో పంట సంరక్షణపై ఆసక్తి చూపాలని, నేమాస్త్రం వాడకం పర్యావరణానికి మేలు చేస్తుందని దానిని ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వి.ఎ.ఎ ఆశాజ్యోతి, ఐ సి ఆర్ పి భవాని, పలువురు రైతులు పాల్గొన్నారు.

## బొబ్బిలి పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ



**బొబ్బిలి, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టింది. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చింది. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని సూచించింది. బిజెపి విజయనగరం జిల్లా కార్యదర్శి శ్రీ ముగడ అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తిరంగా ర్యాలీ ని, ఈరోజు ఉదయం బొబ్బిలి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, గౌరవ ఎమ్మెల్యే ఆర్. వీ.శ ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన ప్రారంభించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బేబీ నాయన తో కలిసి కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పెద్దయెత్తున పాల్గొని, అంబేద్కర్ విగ్రహం నుంచి వందేమాతరం అంటూ నినాదాలతో దక్షిణ దేవిడీ జంక్షన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.

## 169 మద్యం సీసాలను ధ్వంసం చేసిన పోలీసులు



**పూసపాటిరేగ, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** మండలంలో పట్టుబడిన పారు మద్యం కేసులను పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ లో మంగళవారం మద్యం సీసాలను ధ్వంసం చేశారు. ఎక్సైజ్ శాఖ సహాయ సూపరిండెంట్ దొర పర్యవేక్షణలో ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఆరు అనధికారిక మధ్యం కేసులను 1609 మద్యం సీసాలను ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా




**శ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు రాబోయే నెల 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగే ఈ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాజీ పద్ధతి ద్వారానే ఇరు పక్షాలు గెలుస్తాయని, భవిష్యత్తులో సౌహార్ద సంబంధాలు కొనసాగుతాయని చెప్పారు. మోటారు వాహన ప్రమాదాల కేసుల్లో బీమా సంస్థలు త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి సి.హెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాలుగవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎల్.ఫణికుమార్, కార్యదర్శి కె.హరిబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్, అదనపు ఎస్పి పి.శ్రీనివాసరావు, డీఎస్పీ వి.వెంకటప్పరావు, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్ రంగనాథన్ జయంతి



**మెలియాపుట్టి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రంగనాథన్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి అనురాధ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగనాథన్ లైబ్రరీ సైన్స్ రంగంలో దూరదృష్టి గల మార్గదర్శకుడని కొనియాడారు. గ్రంథాలయ శాస్త్రంలో ఐదు ప్రధాన సూత్రాలు కనుగొని వాటిని విస్తృతంగా ప్రచారం చేశారన్నారు.ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయాధికారుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి శ్వేతా , జయంతి,ప్రియాంక, ధనుంజయ్ సహాయకురాలు హేమలత , లీడర్స్ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ



**ఆమదాలవలస, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డిసిసిబి చైర్మన్ శివ్వా ల సూర్యనారాయణ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శ్రేయస్కరమని అన్నారు. మహిళలకు ఉచితంగా ఐదు రకాల బస్సుల్లో ప్రయాణం కల్పించడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. అధికారం చేపట్టిన మరుక్షణమే మూడు వేల రూపాయల పెన్షన్ 4000 రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని వివరించారు. అలాగే సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ సంక్షేమ పథకాలను ఒక్కొక్కటి ఏడాదిలో అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆగస్టు 15 నుంచి అమల్లోకి వస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం దశల వారీగా హామీలన్నీ అమలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని వివరించారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మా మాధవి, మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, టిడిపి నాయకులు కూన ఆంజనేయులు, బోనెల అప్పారావు, తోట రాము, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ..

### రాష్ట్రంలో ఈరోజు బ్లాక్ డే..




**నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** పులివెందులలో జరుగుతున్న జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా జరిగిన దారుణ అక్రమాలపై మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా స్పందించారు. "ఈ రోజు ప్రజాస్వామ్య చరిత్రలో ఒక బ్లాక్ డే. పులివెందులలో ప్రజాస్వామ్యం పూర్తిగా హరించబడింది. మా పార్టీ జడ్పీటీసీ అభ్యర్థికి కూడా ఓటు వేయించకుండా అడ్డుకోవడం అంటే పరిస్థితులు ఎంత దిగజారిపోయాయో చూపిస్తోంది. ఇది పాలకుల చేతగానితనానికి, నిరంకుశత్వానికి నిదర్శనం. ప్రజలు ఓటు వేయకుండా అడ్డుకోవడం ఎన్నికల ప్రక్రియను హత్య చేసినట్లే," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు పూర్తిగా అక్రమం, రాజకీయ కక్షసాధనకు నిదర్శనం" అని కృష్ణదాస్ తీవ్రంగా విమర్శించారు. "తెల్లవారుజామున సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి చట్టబద్ధ కారణం లేకుండా ఆయనను హౌస్ అరెస్ట్ చేసి, తరువాత అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. టీడీపీ ఏజెంట్లు దాడులు చేస్తుంటే వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం చట్టం పట్ల పోలీసుల మొఖం ఎటు తిరిగిందో చూపిస్తోంది" అని ఆయన మండిపడుతూ కొన్ని డిమాండ్లు చేశారు.

1. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా నిర్వహించాలి. 2. జరిగిన అక్రమాలపై న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలి. 3. ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి.

"ప్రజల ఓటు హక్కు పవిత్రమైనది. దాన్ని దోపిడీ చేయడం చరిత్ర ఎప్పటికీ క్షమించదు. పులివెందులలో నేడు జరిగినది ఎన్నిక కాదు ప్రజాస్వామ్యానికి జరిగిన అంత్యక్రియలు," అని ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా స్పందించారు. ఈ విలేకరుల సమావేశం నియోజకవర్గ నాయకులు, ఎంపీపీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి దృష్టికి కార్యకర్తల కష్టాలు

### - జగన్మోహన్ రెడ్డి దృష్టికి మూలపేట నిర్వాసితుల సమస్య
### - పార్టీ కార్యక్రమాల నిర్వహణపై తిలక్‌ను అభినందించిన జగన్ మోహన్



**నందిగాం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తెలుగుదేశం నాయకులు చేస్తున్న దాడులు, పోలీసుల ద్వారా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, సానుభూతిపరులపై బనాయిస్తున్న అక్రమ కేసులవిషయమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ లిపేరాడ తిలక్ తీసుకెళ్లారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జిజగన్మోహన్ రెడ్డి నీ తిలక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమ కేసులు బనాయించి వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని, తమకు అనుకూలమైన అధికారుల ద్వారా పంచాయతీలు, మండల పరిషత్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. మూలపేట పోర్టు నిర్వాసితులైన మూలపేట, విష్ణు చక్రం గ్రామస్తులకు పోర్టు నుంచి రావలసిన బకాయిలు విడుదల కాకుండా అడ్డుపడుతున్న ఉన్నారని పరిహారంపై నిలదీస్తున్న వారిని పై కేసులు పెడుతున్నారని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జగన్ మూలపేట, విష్ణు చక్రం గ్రామాలకు చెందిన వారిని తాడేపల్లి తీసుకురమ్మని చెప్పినట్టు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో సంస్థగతంగా పార్టీ నిర్మాణం గ్రామ కమిటీలు, మండల, నియోజకవర్గస్థాయి కమిటీలు పూర్తి చేయడం జరిగిందని, వెన్నుపోటు కార్యక్రమం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం టెక్కలి నియోజకవర్గం లో పెద్ద ఎత్తున చేపట్టినట్టు జగన్మోహన్ రెడ్డికి తిలక్ వివరించగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల లితిలక్‌లిను జగన్మోహన్ రెడ్డి అభినందించారు.

# విశాఖ కలెక్టర్‌పై జనసేనానికి ఫిర్యాదు



**గాజువాక, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** విశాఖ కలెక్టర్ ఎంఎన్ హరీంధర ప్రసాద్ తమ పట్ల వ్యవహరించిన తీరుపై విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఫిర్యాదిచ్చామని హిందూ ధర్మ రక్షా సమితి అధ్యక్షులు కొత్తలంక భువనేశ్వరి శర్మ పేర్కొన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యాలయ సిబ్బందికి అర్జీ అందజేశామని స్పష్టం చేశారు. గాజువాకలోని జీవీఎంసీ 65వ వార్డులో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్యమతస్తులు దౌర్జన్యంగా వచ్చి భక్తుల పట్ల వ్యవహరించిన తీరును తాము తొలి నుంచీ ఖండిస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. అక్కడి తహసీల్దార్ అమల తమను పంపించారంటూ గుర్తు తెలియని 20మంది వ్యక్తులు మద్యం సేవించి, చెప్పులు ధరించి గుడిలోకి ప్రవేశించి అసభ్యంగా, దౌర్జన్యంగా, గుండా గిరీ చేయడంపై తాము ఇప్పటికే ఫిర్యాదిచ్చామన్నారు. అయితే ఇదే విషయమై తాము కలెక్టర్ హరీంధర ప్రసాద్‌ను కూడా కలిసి ఫిర్యాదిచ్చామని, సనాతన ధర్మంపైనా, హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా గాజువాక అధికారుల చర్యలున్నాయంటూ వినతిపత్రం అందజేశామన్నారు. అయితే అందుకు స్పందనగా కలెక్టర్ 'ఇకపై ఇలాంటి సంస్థల వాళ్ళు ఎవరొచ్చినా ముందు వాళ్ళని లోపల తోసేస్తామని' చెప్పడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ హోదాలో ఉన్న వ్యక్తి కూడా హిందూ ధర్మానికి జరుగుతున్న అన్యాయంపై వినకుండా తమ అధికార యంత్రాంగంపైనే మద్దతు పలకడంపై తాము పోరాడతామన్నారు. విశాఖలో రెవెన్యూ యంత్రాంగం వ్యవహరించిన తీరుపై తమకు న్యాయం జరగకపోవడం, హిందువుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉండడంతోనే తాము ఇంత వరకు రావడం జరిగిందని జనసేనాని పవన్ కల్యాణ్‌నుద్దేశించి తాము లేఖ కూడా రాసి, ఫిర్యాదిచ్చామన్నారు.

## బాబు షూరిటీ– మోసం గ్యారంటీ



**ఆరిలోవ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో జీవీఎంసీ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఆరిలోవ, బూత్ నంబర్16 , ఎస్ కె ఎం ఎల్ నగర్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి, కూటమి ప్రభుత్వం చేసిన మోసం ప్రజలకు ఇచ్చిన హామీలను మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారు, సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు ఏ విధంగా మోసం చేశారు అని ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యాల సాగరక, వానపల్లిఈశ్వరరావు,బేతాదుర్గారావు,ప్రసంగి వాసు,పాండ్రంకి బంగార్రాజు, రాగోలు పోలరావు, ఓసెట్టి అప్పలనాయుడు, కాకర గోవిందు, పాండ్రంగి శ్రీను, వంకర బాబురావు, వైఎస్ఆర్ సిపి వివిధ అనుబంధ సంఘాలు అధ్యక్షులు, వైఎస్ఆర్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఉచిత వైద్య సహాయం

**క్యాన్సర్ రోగుల కోసం' అపోలో' ముందడుగు**




**ఆరిలోవ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ రోగం తో బాధపడుతున్న వారు,అలాగే చికిత్స చేసుకున్న తర్వాత మందులు తీసుకుంటున్న వారి కోసం దేశంలో మొదటిసారిగా ఆరిలోవ అపోలో ఆసుపత్రి టోల్ ఫ్రీ నెంబర్ను మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా అపోలో కాన్సర్ వైద్యులు మాట్లాడుతూ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే ఎటువంటి ప్రమాదం లేకుండాక్యాన్సర్ నుండి బయటపడవచ్చని చాలామందికి అవగాహన ఉన్నప్పటికీ క్యాన్సర్ లక్షణాలు కనిపించినా,అస్పత్రి కి వెళ్ళివైద్యులను సంప్రదించడానికి చాలామంది ముందుకు రావడం లేదన్నారు. వ్యాధి లక్షణాలు ముదిరి, కాన్సర్ అడ్వాన్స్ స్థాయి కి చేరుకొన్న రోగులు ఆలస్యం గా అస్పత్రి కి రావడం వల్ల వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇటువంటి వారి కోసం ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందని క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమను సంప్రదించి వివరాలు వెల్లడిస్తే,రోగ అనుమానితులుగా గుర్తించే వారికి ఆసుపత్రి వద్ద పరీక్షలు చేయడానికి వీలవుతుందని తద్వారా ప్రారంభ దశలోనే క్యాన్సర్ గుర్తించడానికిమార్గం సుగమనం అవుతుందన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 1800 203 1066 అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు.అపోలో కాన్సర్ విభాగం వైద్యులు డాక్టర్ ఎమ్ పి ఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ పి.నిరంజన్,కె.ధీర జ్,డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వి ప్రదీప్,సి ఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ పాల్గున్నారు.

## నులిపురుగుల మందులు పంపిణీ



**ఆరిలోవ, ఆగస్టు12, మేజర్‌న్యూస్:** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 12వ వార్డు లీలాసుందరయ్యనగర్ గ్రామం లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో బాల,బాలికలు కు సచివాలయం ఏఎన్ఎం కనకమహాలక్ష్మి, ఆశా వర్కర్ చంద్రకళ, అంగన్వాడి టీచర్లు పూర్ణ , కామేశ్వరి, పిల్లల తల్లిదండ్రులు సమక్షంలో నులి పురుగుల మందులు లీలాసుందరయ్యనగర్ గ్రామ అధ్యక్షులు, విశాఖ టీడీపీ పార్లమెంట్ కమిటీ జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గదిపాము రవి, మైలపల్లి బాల,చెవ్వేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**- చందాల పేరుతో బలవంతపు వసూలు చేస్తే చర్యలు తప్పవు**

**- ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు**



**ఆరిలోవ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** రాబోయే వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు చందాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉత్సవాలు జరుపుకున్న నిర్వాహకులు తప్పనిసరిగా సింగల్ విండో సిస్టం ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పండుగ నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా పందిర్లు వేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగించొద్దని, వాహనదారులకు, పాదచారులకు ఆటంకాలు లేకుండా పందిర్లు వేయాలని తెలిపారు. డీజేలు, భారీ సౌండ్ సిస్టంలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు గురి చేయవద్దని, చందాలు పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దని హెచ్చరించారు.

## కదిలిన యంత్రాంగం

**- "అంధకారంలో పిఎం పాలెం"**

**వార్తపై కదిలిన అధికారులు**

**- సూర్య వార్త ఎఫెక్ట్**

సూర్య ఎఫెక్ట్



**పిఎం పాలెం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** సూర్య కథనంతో వెలుగులోకి వచ్చిన అంధకారంలో పిఎం పాలెం శీర్షికపై ఎట్టకేలకు అధికారుల్లో చలనం వచ్చింది. సూర్య కథనంతో మంగళవారం కార్ షెడ్ కూడలి నుంచి పిఎం పాలెం చివరి బస్టాప్ వరకు సెంట్రల్ లైట్లు వెలగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. లైట్లు వెలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా సెంట్రల్ లైటింగ్ వెలగక నానా అవస్థలు పడుతున్నామని, ఆ రోడ్డులో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. అయితే ఎట్టకేలకు అధికారుల్లో కదలిక రావడంపై స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతిరోజూ సెంట్రల్ లైటింగ్ వేలిగేల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.

## మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన స్థాయి సంఘం సభ్యులు



**విశాఖపట్నం ఆగస్టు 12, మేజర్ న్యూస్:** ఇటీవల నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు నగర మేయర్ పీలా శ్రీనివాసరావును మంగళవారం పెందుర్తి మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు విశాఖ నగర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, స్థాయి సంఘంలో ప్రతి అంశం అభివృద్ధి కొరకు ప్రాధాన్యత ఇస్తూ క్షుణ్ణంగా చర్చ జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థాయి సంఘం సభ్యులు కొణతాల నీలిమ, గంకల కవిత, దాడి వెంకట రామేశ్వరరావు, సేనాపతి వసంత, గేదెల లావణ్య, రాపర్తి త్రివేణి వరప్రసాద్, మాదంశెట్టి చిన తల్లి, మొల్లి ముత్యాలు, తెలుగుదేశం నాయకులు మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## గంటాపై 2009 ఎన్నికల నాటి కేసు కొట్టివేత



**విశాఖపట్నం ఆగస్టు 12, మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో అనకాపల్లి టౌన్ పోలీసులు నమోదు చేసిన అభియోగాలు రుజువు కాకపోవడంతో విజయవాడలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై ఆ కేసును కొట్టి వేస్తూ సోమవారం తీర్పునిచ్చింది. అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున గంటా శ్రీనివాసరావు పోటీ చేసిన విషయం విదితమే. ఓటర్లకు పంచుతున్నారని 27 క్రికెట్ కిట్లు, 3 చీరలను, పార్టీ ప్రచార సామగ్రిని అనకాపల్లి టౌన్ పోలీసులు సీజ్ చేసి.. గంటా శ్రీనివాసరావుపై క్రైమ్ నెంబర్. 133/ 2009 u/s 171 (E) r/w ఐపీసీ 511 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ జరిపిన ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు స్పెషల్ జడ్జి.. గంటా శ్రీనివాసరావుపై అభియోగాలు నిరూపణ కాకపోవడంతో కేసు కొట్టి వేస్తూ తుది తీర్పును ఇచ్చారని సీనియర్ న్యాయవాది ఉగ్గిన సూర్యనారాయణ తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**బాడంగి, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్‌ను దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ మరియు మండలి, హెల్పింగ్ సొసైటీ హైదరాబాద్ సంయుక్తంగా పంపిణీ చేశాయి. ఈ సందర్భంగా దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈవో ఎల్.శాంతి మాట్లాడుతూ, మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్‌దొర, విద్యార్థులు పాఠ్యాంశాలను రాయడానికి ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. బాడంగి సర్పంచ్ కె.రమేష్, పేద విద్యార్థుల విద్యా ప్రగతికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అభినందించారు. స్థానిక ఎంపీటీసీ దేవరపల్లి శ్రీను, పుస్తకాలు అందించడం ద్వారా విద్యా నాణ్యత పెరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో దీక్షా సిబ్బంది శ్రీరామ్ మూర్తి, ఈశ్వరరావు, మండలంలోని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. దీక్ష మరియు హెల్పింగ్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

# దామా భూ దాష్టీకం!



**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**



వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు చేస్తూ, ప్రభుత్వ భూములను అప్పనంగా కాజేస్తూ, ఓ హత్యలో కీలక నిందితుడిగా ఉంటూ, ఎన్నో దౌర్జన్యాలకు పాల్పడుతూ,పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదయి అరెస్టు నుంచి తప్పించుకుంటూ వస్తున్న రౌడీ షీటర్, వైసీపీ నాయకుడు దామా సుబ్బారావును ఎట్టకేలకు దువ్వాడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుతో అతని ఆగడాలకు అడ్డుకట్ట పడింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ అండదండలతో మరింత రెచ్చిపోయి, బరితెగించి పలు వరుస నేరాలకు పాల్పడుతూ ప్రజలకు కంటి మీద నిద్ర లేకుండా చేశాడు. బాధితులు అతని మీద పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం అతనిని కొమ్ముకాస్తూ వచ్చింది. దీంతో పోలీసు అధికారులు కానీ అటు రెవెన్యూ అధికారులు కానీ అతని మీద చర్యలు తీసుకునేందుకు సాహసించలేకపోయారు. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అతనిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. గాజువాకలోని తహసిల్దార్ బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం. నిందితుడు దామా సుబ్బారావు కూర్మన్నపాలెం గ్రామంలోని సర్వే నెం.47లో దాదాపు 250 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న అభ్యంతరకరమైన ప్రభుత్వ భూమిని అంటే గెడ్డను ఆక్రమించుకున్నాడని అలాగే ఆ ప్రభుత్వ భూమిలో మెటల్ రోడ్డు వేయడం ద్వారా కార్యకలాపాలు ప్రారంభించాడని తన సిబ్బంది గుర్తించి తహసిల్దార్ కు పిర్యాదు చేయ్యడం జరిగింది. అంతకుముందు,రెవెన్యూ సిబ్బంది ఆ ఆక్రమణను ఆపివేసి ఈ ఏడాది మార్చి 21న ప్రభుత్వ భూమి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి, అభ్యంతరకరమైన ప్రభుత్వ భూమిని ఆక్రమించవద్దని దామా కు సూచించడం జరిగిందని చెప్పారు. అదే భూమిని నిందితుడు దామా ఆక్రమించాడని తాసిల్దార్ తెలిపారు. కానీ, పదేపదే సూచనల తర్వాత కూడా నిందితుడు ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ భూమి హెచ్చరిక బోర్డును తొలగించి, ఆ ప్రభుత్వ భూమిలో మెటల్ రోడ్డు వేయడం ద్వారా కార్యకలాపాలు ప్రారంభించాడని ఆరోపించారు. గట్టిగా నిలదీసిన రెవెన్యూ సిబ్బందిని తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించాడని పేర్కొన్నారు.

### తహసిల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు..

గాజువాక తహసిల్దార్ నివేదిక ఆధారంగా, దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేశారు. బిఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడు దామా సుబ్బారావును అరెస్టు చేసినట్లు తెలుస్తోంది! నిందితుడు వైసీపీ సీనియర్ నాయకుడు వై.వి సుబ్బారెడ్డికి సన్నిహిత అనుచరుడు. ప్రస్తుతం దామా సుబ్బారావు వైఎస్ఆర్సిపి దూరంగా ఉన్నాడు అయినప్పటికీ కూటమి ప్రభుత్వం లో తన హవా కొనసాగిస్తూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ కబ్జాలు కొనసాగేవి.. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం దామా అరాచకాలు పై చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది!

### హత్య కేసులో కీలక నిందితుడు..?

సంచలన రేపిన సబ్బవరం శివారు ప్రాంతాల్లో గెదల రాజు కాల్చి హత్య చేసిన కేసులో దామా సుబ్బారావు కీలక ముద్దాయిగా ఉన్నారు. అనేక లే ఔట్ ల పేరుతో భూ కబ్జాల దందా కూడా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అరాచక శక్తిగా మారారు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు అతని హవా కొనసాగింది. పార్టీ నేతల అండదండలతో, వైసీపీ ప్రభుత్వం మద్దతుతో, పోలీసుల సహకారంతో అప్పట్లో ఆయన ఎన్నో అరాచకాలకు కేంద్ర బిందువుగా మారాడు. ప్రతిపక్షంలో ఉన్న అప్పటి టిడిపి, జనసేన నాయకులకు కొరకరాని కొయ్యగా మారాడు. దామా సుబ్బారావు చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రతిపక్ష పార్టీలు తప్పుపడుతూ ఉండేవి మీడియా ద్వారా అతను చేస్తున్న ఆగడాలను ప్రజలకు తెలియజేసేవి. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది ఇక ఆ పార్టీలో దామ సుబ్బారావు కీలక నేత ఇక అతనిని ఎవరూ కూడా టచ్ చేయలేని పరిస్థితి నెలకొంది ఇదే అదునుగా అతని రెచ్చిపోతూ పలు నేరాలకు పాల్పడేవాడు. ఎవరైనా తనని నిలదీసి అడిగితే వారిపై భౌతిక దాడులకు కూడా దిగేవాడు. కొంతమంది భయపడి అతనిపై ఫిర్యాదులు చేసేందుకు వెనక్కి తగ్గారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దామా సుబ్బారావు పై దృష్టి సారించింది అతను చేస్తున్న నేరాలకు అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావించింది. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం ఉచ్చు లో అతను చిక్కుకున్నాడు దువ్వాడ పోలీసులు తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దామా సుబ్బారావును అరెస్టు చేశారు!!

## సైబర్ బాధితులను ఆదుకుంటాం

### విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**




విశాఖపట్నం పోలీసులు చట్టపరమైన ప్రక్రియ ద్వారా సైబర్ క్రైమ్ ఇన్స్టంట్ లోన్ యాప్ కేసులో సీజ్ అయిన అమౌంట్ ను లోన్ యాప్ బాధితులకు తక్షణ సహాయం కొరకు చర్యలను తీసుకోవడం జరుగుతుందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్జీ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్ర ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసు వారు సైబర్ క్రైమ్ ఇన్స్టంట్ లోన్ యాప్ కేసులో సీజ్ అయిన క్రిప్టో కరెన్సీ ను ఇండియన్ కరెన్సీ లోకి మార్చి ఆ అమౌంట్ ను లోన్ యాప్ బాధితులకి తక్షణ సహాయంకు చర్యలను తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. విశాఖపట్నంలో సైబర్ క్రైమ్ గణాంకాలు ప్రకారం 295 లోన్ యాప్ బాధితులను గుర్తించడం జరిగిందని, అందులో సుమారు 100 మంది దాకా అధిక మొత్తంలో రుణాలు చెల్లించి డబ్బులు నష్టపోయి ఉన్నారని అన్నారు. సైబర్ క్రైమ్ ఇన్సెంట్ లోన్ యాప్ కేసులో సీజ్ అయిన రిప్టో కరెన్సీ ను ఇండియన్ కరెన్సీ లోకి మార్చి, ఈ 48 లక్షల రూపాయలును లోన్ యాప్ బాధితులకి తక్షణ సహాయం కొరకు లీగల్ ప్రాసెస్ ద్వారా అప్పగించుటకుగాను చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఆ యొక్క 48 లక్షల రూపాయలు లోన్ యాప్ బాధితులకి వాళ్ళ అకౌంట్లోకి లీగల్ ప్రాసెస్ ద్వారా జమ చేయడం జరిగిందని చెప్పారు. రోజురోజుకి సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలలో ఎంతో అవగాహన కల్పిస్తున్న కూడా ప్రజలు ఇంకా, ఇంకా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతూ ఉన్నారని, సైబర్ నేరాలని అరికట్టడానికి, వాటి మూలాలను ఛేదించడానికి సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు నిరంతరం పాటుపడుతున్నారని వెల్లడించారు.

## సమాజాన్ని మార్గనిర్దేశం చేసేది యువతే

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**పార్వతీపురం, ఆగష్టు 12, మేజర్ న్యూస్ :** సమాజాన్ని మంచి మార్గంలో నడిచేలా మార్గనిర్దేశం చేసేది యువత మాత్రమేనని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిప్రాయ పడ్డారు. లయన్స్ క్లబ్, ఎన్సీసీ, ఎయిడ్స్ నియంత్రణ, కళాశాల యాజమాన్యం సారథ్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు కొత్తవలసలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళ వారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో బాగా చదివే విద్యార్థులు ఉన్నారని, అందుకే పదో తరగతి, ఇంటర్, డిగ్రీల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని కితాబిచ్చారు. నేర్చుకున్న విద్యతో క్రమశిక్షణ, విద్యాప్రమాణాలు, నైపుణ్యం పెరగాలని అన్నారు. అంతేగాని విలాసలకు అలవాటు పడి యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లరాదని సూచించారు. విద్యార్థులు నేర్చుకున్న విద్యాబుద్ధులతో డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు యువత అంబాసిడర్లు కావాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహానుభావులు నమ్ముకున్న సిద్ధాంతం, సమాజం కోసం పనిచేసారని గుర్తుచేశారు. అదేవిధంగా ప్రస్తుతం డిగ్రీ చదివే విద్యార్థులందరూ, యువత పెడత్రోవ పట్టకుండా సన్మార్గంలో నడిచేలా సమాజాన్ని దిశా నిర్దేశం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి, నాటు సారా వంటి మత్తు పదార్థాలను నివారించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశామని, ఇందులో యువత కూడా భాగస్వామ్యమై డ్రగ్స్ ను, ఎయిడ్స్ ను నివారించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం ఎయిడ్స్ నియంత్రణపై పోస్టర్లను ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. టి. జగన్మోహనరావు, జానపద కళాకారుడు దామోదర గణపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. చలపతిరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.సీతారామ్, లయన్స్ క్లబ్, ఎయిడ్స్ సిపిఎం శైలజ, కళాశాల అధ్యాపకులు, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు



**మక్కువ, ఆగష్టు 12, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రల ఆరాధ్య దైవం, పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో పవిత్ర గోముఖీ నదీ తీరంన వెలసిన శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం ఉచిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహించ నున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ మాసం పురస్క రించుకొని చదురుకుడిలో ఈనెల 15వ తేదీ నాల్గవ శుక్రవారం నాడు కుంకుమ పూజలు నిర్వహించినట్టు తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న సామూహిక ఉచిత కుంకుమ పూజలు ఉదయం తొమ్మిది గంటలకు ప్రముఖ ఋత్విక్కులచే జరుపనున్నట్టు ఆయన వివరించారు. భక్తులు, స్త్రీలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ పోలమాంబ అమ్మవారి ద ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్న దలచిన భక్తులకు శ్రీ అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు, తమలపాకులు వగైరా పూజ సామాగ్రి దేవస్థానము నుండి ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పూజలో పాల్గొనున్న భక్తులు కలశం,కొబ్బరి కాయ, ఆచమనపాత్ర , పూలు, అమ్మవారికి నైవేద్యం వగైరా తీసురావాలని ఈవో ,బీ శ్రీనివాసరావు సూచించారు.




## అంగన్వాడీ కేంద్రాల్లో డీవార్మింగ్ డే




**గరుగుబిల్లి, ఆగష్టు 12, మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం (2)లో పిల్లలకు నులిపురుగుల నివారణకు సంబంధించిన టాబ్లెట్లను వేయించడం జరిగిందని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ ఎన్ ఎన్ జగదీశ్వరి అన్నారు. ఈసందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు మంగళవారం నులిపురుగుల నివారణ టాబ్లెట్లను నులిపురుగుల నివారణకు సంబంధించిన టాబ్లెట్లను వేయించడం పై తగు సూచనలు సలహాలను అనంతరం పి హెచ్ ఎన్ జగదీశ్వరి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమములో భాగముగా విద్యా ర్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేయించడం జరిగిందన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ రక్తహీనత నివారణకు నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాలలోపము,ఆకలి మంద గించడం, నీరసం, బరువుతగ్గడం, తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈమేరకు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు వేయించడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమం లో స్థానిక ఏ ఎన్ ఎం అంగన్వాడీ వర్కర్ పల్ల కృష్ణవేణి, ఆశ కార్యకర్త రామ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం. ఆగస్టు 12, మేజర్ న్యూస్:** కురుపాం గ్రామానికి చెందిన బెంకిలి శివన్నాయుడు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 48,079/- ల ఆర్థిక సహాయాన్ని మంగళవారం సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ మేరకు మంగళవారం బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల కన్వీనర్ కె.వి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు ఎం. భూషణ్ రావు, సుకేష్ చంద్ర, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చాడలో 13 అడుగుల కింగ్ కోబ్రా హల్ చల్



**కురుపాం, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** కురుపాం మండలం కిచ్చాడా గ్రామంలో అగురు శివ ఇంటి వద్ద ఉన్న బాత్రూం డోర్ తీయగా సుమారు 13 అడుగుల కింగ్ కోబ్రా సడన్గా కనిపించడంతో శివ కుటుంబ సభ్యులు హడలెత్తిపోయారు వెంటనే బయటికి పరుగులు తీయగా అదే సమయంలో ఫారెస్ట్ రేంజ్ గంగరాజుకు సమాచారం ఇచ్చారు వెంటనే ఫారెస్ట్ రేంజ్ అధికారులు స్పందించి స్నేక్ క్యాచర్లను పిలిపించి కింగ్ కోబ్రా ను చాకచక్యంగా పట్టుకున్నారు దీంతో గ్రామ ప్రజలు అందరూ ఊపిరి పీల్చుకున్నారు అనంతరం అటవీ శాఖ అధికారులు కింగ్ కోబ్రా ను దూర ప్రాంత అడవిలో విడిచిపెట్టారు

## పీఆర్ డిఈ, ఏఈలతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమీక్ష




**పార్వతీపురం, ఆగష్టు 12, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన పంచాయతీరాజ్ డిఈ, ఏఈలతో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, కాలువలు పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అవసరమైన చోట రోడ్లు, కాలువలు నిర్మాణానికి ఎస్టిమేట్లు తయారుచేసి ఇవ్వాలని సూచించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు అయినందున వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పాలకొండ, ఆగష్టు 12,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాలకొండ డిపో వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన్యం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి కోటేశ్వరరావు కే శంకర్రావు హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ తక్షణమే పిఆర్సిని ప్రకటించాలని అలాగే వేతన సవరణ అయిపోయి ఇప్పటికీ రెండు సంవత్సరాలు పూర్తయి నందన ఐఆర్ ప్రకటించాలని మరియు గవర్నర్ పేట -2 డిపోకు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని లులూ సంస్థకు మొదలయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని . పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఏం ఈహెచ్ఎస్ స్థానంలో పాత విధానాన్ని ప్రోత్సహించాలని కోరారు ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు ఎస్ట్ రావు చైర్మన్ సుబ్బారావు సీసీఎస్ డెలిగేట్ ఎం వైకుంఠం జిల్లా ఉపాధ్యక్షుడు పి ఎల్ రావు తదితరులు పెద్ద సంఖ్యలో లో హాజరయ్యారు



# ఆల్బెండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలి

## పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** చేతులను సబ్బుతో శుభ్రపరచు కొని ఆహారాన్ని తీసుకోవడం వలన నులిపురుగుల నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆహార పదార్థాలు తీసుకునే ముందు, తరువాత శుభ్రపరచుకోవడం అలవాటుగా మారాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం స్థానిక డీవీఎం పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ప్రబలుతాయన్నారు. అందుకే వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలని అన్నారు. డీ-వార్మింగ్ డే సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ విద్యార్థులతో నమిలి మింగించారు. ఒక సం.రం నుండి 19 ఏళ్ల వరకు పిల్లలు, విద్యార్థులు వీటిని తప్పక తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని, ఈ రోజు వేయబడని వారికి ఈనెల 20న మాప్అప్ కార్యక్రమంలో మాత్రలు వేయాలని ఆదేశించారు. రక్తహీనతగా గుర్తించిన కిశోర బాలికలకు ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, ఆర్.బి.ఎస్.కె పిఓ డా. టి.జగన్మోహన రావు, డిఈఓ బి.రాజ్ కుమార్, స్టేట్ కన్సల్టెంట్ డా కె.కిరణ్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డా.రఘు,డా. వినోద్, డా.కౌశిక్, వైద్యాధికారి డా.లావణ్య, హెచ్ఎం శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేసిన పిఎసిఎస్ చైర్మన్లు



**సీతానగరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** పార్వతీపురం నియోజక వర్గం సీతానగరం మండలం గెడ్డలుప్పి, తామర కండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షులుగా నియమతులైన చొంగల సింహాచలం, యమల శ్రీరామలునాయుడు డైరెక్టర్లు భోగి అప్పలనాయుడు వెన్నెల శంకర్రావు, అంటిపేట పిఎసిఎస్ చైర్మన్ ఎగిరెడ్డి భాస్కరనాయుడు తదితరులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఉదయం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పూలమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ్ చంద్ర సహకారంతో తమకు పదవులు వచ్చాయని వాటిని రైతుల కోసం ఉపయోగించి ప్రభుత్వానికి ముఖ్యంగా ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మంచి పేరు తీసు కొస్తామని స్పష్టం చేశారు. పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లుగా ఎంపికైన నాయకులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు మంచి సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు. గొట్టాపు అప్పారావు. కర్రి శంకర్రావు తో పాటు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మోటారు సైకిల్‌పై తరలిస్తున్న మద్యం బాటిల్‌లు స్వాధీనం



**గరుగుబిల్లి, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దళాయి వలస రహదారి జంక్షన్ లో మోటారు సైకిల్ పై అక్రమంగా తరలిస్తున్న 35 మద్యం సీసాలును స్వాధీనం చేసు కోవడం జరిగిందని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పట్నాన రమేష్ నాయుడు తెలిపారు.దళాయివలస గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం సీసాలును మోటారు సైకిల్ పై తరలిస్తున్నట్లు అందిన సమా చారం మేరకు దాడులు నిర్వహించి మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈమేరకు 35 మద్యం సీసాలను స్వాధీనం చేసు కోవడంతోపాటు వాటర్ సైకిల్ ను సీజ్ చేశామన్నారు.అదేవిధంగా కేసు నమోదు చేసి ముద్దాయిని పార్వతి పురం కోర్టుకు తరలించ జరిగిందని ఎస్ ఐ పి రమేష్ నాయుడు పేర్కొ న్నారు.ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు.గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్వహించిన, అదే విధంగా నాటు సారాను విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించ చాలని కోరారు.ఈదాడుల్లో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తోటపల్లి ట్రస్ట్ బోర్డుకు దరఖాస్తులు ఆహ్వానం



**గరుగుబిల్లి, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండరామస్వామి ఆలయాలకు ట్రస్ట్ బోర్డు నియామకానికి సంబంధించి అర్హులైన వారు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాల్సి ఉందని తోటపల్లి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్తు విజయవాడ వారి ఉత్తర్వులు ప్రకారం ధర్మకర్తల మండలి పదవికి దరఖాస్తులు కోరి ఉన్నందున అర్హులైన వారు నిర్దేశించిన సమయంలోగా దరఖాస్తులను అందజేయాల్సి ఉందని పేర్కొన్నారు.అందజేసిన దరఖాస్తులను దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సూర్యనారాయణ తెలిపారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమం



**పాలకొండ, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** మండలం పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ పి రమ్య ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. 1 సం నుండి 19 సం మధ్య వున్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్ఈ పరిధిలోగల ఉన్నత పాఠశాల లో. అంగన్వాడి సెంటర్లలో. పలు పాఠశాలలో విద్యార్థులకు సమక్షంలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడ మైనది. ఈ కార్యక్రమం ఆమె మాట్లాడుతూ పిల్లలో రక్తహీనత నివారణకు, వారి శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని . పీహెచ్ పరిధిలో 1390 మంది విద్యార్థులను. పిల్లలను గుర్తించడం జరిగిందని అలాగే అందుబాటులో లేని విద్యార్థులకు ఈనెల 20వ తేదీన వేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూర్యనారాయణ . పలువు వైద్య సిబ్బంది ఆశాలు . ఉపాధ్యాయ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 12 (మేజర్ న్యూస్):** విద్యార్థుల్లో నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను వాడాలని తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బుద్దేశ్వర రావు తెలిపారు. మంగళవారం నేషనల్ డి వార్మింగ్ డే వార్మింగ్ డే సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిల్లలలో ఎక్కువగా నులిపురుగులు, ఏలికపాములు ఉంటాయని, ఇవి వారు మాల విసర్జన బయట చేయడం వలన అవి వ్యాపిస్తాయని వాటిని నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. ఈ మాత్రలు 2 సంవత్సరం లోపు వారు 1/2 మాత్రను మెత్తగా చేసి చెంచానీళ్లతో కలిపి తాగించాలని, 2-3 సంవత్సరం లోపు 1 మాత్ర పొడి చేసి నీళ్లతో తాగిస్తామని, 3-19 సంవత్సరం లోపు వాళ్లకు ఒక మాత్ర చెంచాతో నోటిలో వేస్తె విద్యార్థులు నమిలి నీరు తాగాలని అన్నారు. ఈ మాత్రలు ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లోనూ, పాఠశాలల్లోనూ, కళాశాలలు, ఐటిఐలు, పాలిటెక్నికల్ కళాశాలలో ఈ రోజు వేయించామని అన్నారు. అలాగే తాడికొండ పీహెచ్సీ పరిధిలో 11,358 మంది విద్యారులు, అంగన్వాడి పిల్లలు ఉన్నారని, అందులో 11011 పిల్లలకు మాత్రలు మింగించామని తెలియజేసారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడిన వారు మరి ఇతర వ్యాధులతో బాధ పడిన వారు ఉంటే 20 వ తారీఖు నాడు మింగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడికొండ గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రవిబాబు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ సింహాచలం, ఏఎన్ఎం అర్చన, సిబ్బంది మురళీ ఆశలు పాల్గున్నారు.

# గ్రంథాలయంలో రంగనాథ్ జయంతి వేడుకలు



**పాలకొండ, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** గ్రంథాలయ పితామహుడు మరియు గ్రంథపాలకుల దినోత్సవం శాఖా గ్రంథాలయం పాలకొండ లో గ్రంథపాలకుల దినోత్సవం షియాలీ రామామృత రంగనాథన్ జయంతి ని 'లైబ్రేరియన్స్ డే ' గా కొనియాడారు. ఇతను ఆగస్టు 12,1892 లో జన్మించారు. రచయిత, విద్యావేత్త, గణిత శాస్త్రజ్ఞుడు.1933 లో కోలన్ వర్గీకరణ అనేది అతను అభివృద్ధి చేసిన లైబ్రరీ కేటలాగ్ వ్యవస్థ. ఇతను లండన్ విశ్వవిద్యాలయంలో బ్రిటన్ లో లైబ్రరీ సైన్స్ లో ఏకైక డిగ్రీ పట్టాను పొందారు. డ్యూయీ డెసిమల్ వర్గీకరణ ను అనేక పుస్తకాలను తీసుకొని ప్రతి ఒక్కటి పూర్తిగా భిన్నమైన ఫలిత సంఖ్యలతో ఎలా వర్గీకరించవచ్చు దీన్ని వృత్తంగా నిరూపించారు. గ్రంథాలయ వ్యవస్థలో భారీ మార్పులను తీసుకురావాలని మరీ అందరికీ ఓపెన్ యాక్సిస్ మరియు విద్య, వంటి వాటి గురించి రాయాలని ప్రయత్నించాడు. ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బూరు గణేష్ బాబు, రిటైర్డ్ మాష్టర్ . దుర్గా రావు, డి.శ్యామలరావు, భాస్కర్ రావు, అడ్మిన్ శివ మరియు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలి



సీతానగరం, ఆగస్టు 12 (మేజర్ న్యూస్): విద్యార్థుల్లో నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను వాడాలని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు పి .ఉషారాణి తెలిపారు. మంగళవారం నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పిల్లలలో ఎక్కువగా నులిపురుగులు, ఏలికపాములు ఉంటాయని, ఇవి వారు మాల విసర్జన బయట చేయడం వలన అవి వ్యాపిస్తాయని వాటిని నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని . ఈ మాత్రలు 2 సంవత్సరం లోపు వారు 1/2 మాత్రను మెత్తగా చేసి చెంచానీళ్లలో కలిపి తాగించాలని, 2-3 సంవత్సరం లోపు 1 మాత్ర పొడి చేసి నీళ్లతో తాగిస్తామని, 3-19 సంవత్సరం లోపు వాళ్లకు ఒక మాత్ర చెంచాతో నోటిలో వేస్తే విద్యార్థులు నమిలి నీరు తాగాలని . ఈ మాత్రలు ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లోనూ, పాఠశాలల్లోనూ, కళాశాలలో వేయించామని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4 వేల4 వందల మంది విద్యారులు, అంగన్వాడి పిల్లలు ఉన్నారని, అందులో పిల్లలకు మాత్రలు మింగించామని తెలియజేసారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడిన వారు మరి ఇతర వ్యాధులతో బాధ పడిన వారు అలాగే అందుబాటులో లేని పిల్లలకు 20 వ తారీఖు నాడు మి%శి%గిస్తామని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సూర్యదేవుడు. సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యూ డి సి మురళి. సిహెచ్ఓ రమణ సీతానగరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఇల్ల ప్రసన్నలక్ష్మి. హెల్త్ సూపర్వైజర్ , సూపర్వైజర్ లు, ఏఎన్ఎం లు, ఆశలు. ఎం.ఎల్.ఎచ్. హెచ్ ఓ లు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

### 5874 మందికి మాత్రలు పంపిణీ



లక్కవరపుకోట, ఆగస్టు 12, మేజర్ న్యూస్: మండలంలో జాతీయ నులు పురుగుల దినోత్సవం ప్రభుత్వ పి ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు మంగళవారం ఈ కార్యక్రమం ఎల్ కోట మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కేర్రు పార్వతి విద్యార్థులకు మాత్రలు వేసి ప్రారంబించారు మోడల్ స్కూల్ కేజీ బివి ఇతర స్కూల్స్ లో కూడా ఈ కార్యక్రమం లో జరిగినది.హై స్కూల్ లో జరిగిన కార్యక్రమం లో ఇన్చార్జి ఎమ్మార్వో రమేష్ ఎం ఈ ఓ లు కూర్మారావు శ్రీనివాసరావులు స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ సత్యవతి వైద్యాధికారి, వైద్య సిబ్బంది స్కూల్ఎచ్ ఎం వేణు గోపాలరావు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో జూనియర్ కాలేజీలో అంగన్వాడి సెంటర్లలో ఈ రోజు నిర్వహించడం జరిగింది అని మండలం మొత్తం లో 5874 పిల్లలకు ఈరోజు మాత్ర వేయబడింది.అని అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబందించి స్టేట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సత్యవతి మంగళవారం మండలంలో పలు పాఠశాలలను సందర్శించి మాత్రల పంపిణీని పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పిల్లలు ఎదుగుదల పై ఈ నులు పురుగుల ప్రభావం అధికంగా ఉంటుంది అని నులు పురుగులు నివారణకు 1-19 ఏళ్ల పిల్లలు డాక్టర్ సూచనలు మేరకు ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్ లు తప్పక వేయించాలి అని సూచించారు

## డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రానికి ఎనలేని సేవలు




గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్: డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రానికి ఎనలేని సేవలు చేశారని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.టి.శ్రీ వరం కొనియాడారు. మంగళవారం స్థానిక గ్రంథాలయము ఆధ్వర్యంలో గ్రంథాల శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రానికి చేసిన ఎనలేని సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఆయన వలన భారతదేశంలో గ్రంథాలు అభివృద్ధి, నూతన గ్రంథాలు నెలకొల్పబడ్డాయని, గ్రంథాలయ చట్టాలను ఏర్పాటు చేసుకోవడంలో ఆయన కృషి అమోఘమైనదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథ పాఠకులు డాక్టర్ జి. ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రంథాలయ శాస్త్రానికి పంచ సూత్రాలను డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన అందించారని ప్రస్తుత డిజిటల్ యుగం లొ కూడా ఆ పంచ సూత్రాల మీదే గ్రంథాలయాలు నడుస్తున్నాయని, ఆయన వలనదేశంలో గ్రంథాలయ శాస్త్రానికి అపూర్వమైన స్థానం లభించిందని అన్నారు. ఆయన వర్గీకరణ సిద్ధాంతం అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి. కల్పన, ఏ.శ్రీవాణి,జే. స్వరూప, జి.తులసి, పి.కృష్ణారావు సిబ్బంది విద్యార్థివిద్యర్థులు పాల్గొన్నారు.

## కషాయాలు,ద్రావణాలు తయారీపై శిక్షణ

### జట్టు నూతన సంస్థ కార్యాలయంలో శిక్షణ

### జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు



గరుగుబిల్లి, ఆగస్టు 12, మేజర్ న్యూస్:తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయంలో విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన 40 మంది బయో రిసోర్స్ కేంద్రాల యజమానులు మరియు కౌలు రైతులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పలు రకాల కషాయా లు,ద్రావణాలు తయారీ మరియు , ఉపయోగాలు గురించి తెలియ జేశారు.ఈసందర్భంగా ప్రకృతి వ్యవసాయం ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ మాట్లాడుతూ పంటలకు పురుగులు ,తెగుళ్లు సోకిన తర వాత కసాయాలు పిచికారి చేయడం వలన ఎక్కువ ప్రయోజనం కలగద న్నారు.ముందు జాగ్రత్తగా నిమా స్త్రాం, అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలగు కసాయాలు తయారు చేసుకుని పిచికారి చేయడం వలన అధిక ప్రయోజనం పొంది, అధిక దిగుబడులు సాధించడానికి ఆస్కా రం ఉంటుందన్నారు.కాయ,కాండం తొలుచు పురుగులు, పెద్ద పెద్ద పురుగులు, రసం పీల్చే పురుగు లు, నివారించడానికి ఈకసాయాలు ఉప యోగపడతాయని, పర్యావరణానికి, పిచికారి చేసిన వ్యక్తులకు, భూమికి , పంటలకు ఏవిధమైన నష్టం ఉండ దన్నారు. బయో రిసోర్స్ కేంద్రాలలో అన్ని రకాల కసాయాలు అందు బాటులో ఉండాలన్నారు.ఈకసా యాలువలన మిత్ర పురుగులకు నష్టం లేకుండా, శత్రు పురుగులు నివారణకు చక్కగా ఉపయోగ పడ తాయన్నారు.ఈకార్యక్రమంలో కన్సల్టె టెంట్స్ రమాప్రభ , ప్రవీణ్ మాస్టర్ ట్రైనర్ బి.శ్రీరామ్ ,ట్రైనర్స్ సిహెచ్ రవికుమార్, శంకరావు, పాపారావు,బయో రిసోర్స్ కేంద్రాలు యజమానులు తదితరులు పాల్గొ న్నారు.

## ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పోరు సాగించాలి



పార్వతీపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్వతీపురం నగరంలో పలు కాలేజీలలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి బి టీ నాయడు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి బి టీ నాయుడు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరలను తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. ఆగస్టు 12 ది1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ధి కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు.దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా శరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. యువగలం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వికాస్,చరణ్,గణేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ముమ్మరంగా వాహన తనిఖీలు



కురుపాం, ఆగస్టు 12, మేజర్ న్యూస్: కురుపాం మండలం పూతికవలస జంక్షన్లో ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు ఇతనికి లో ప్రతి వాహనం కి ధూపత్రాలు కలిగి ఉండాలని హెల్మెట్ స్పీడ్ లిమిట్ తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచనలు అందించారు మరి కొన్ని వాహనాలకు హెల్మెట్లు ధూపత్రాలు లేని వాటికి ఫైన్లు వేసి మరోసారి ఇటువంటి తప్పులు చేయకుండా హెల్మెట్లు దుపత్రాలు కలిగి ఉండాలని ఎస్సై నారాయణరావు తమ సిబ్బందితో తెలిసి సూచనలు అందించారు

# వాడాడ గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం



బాడంగి, ఆగస్టు 12, మేజర్ న్యూస్: మండలంలోని వాడాడ గ్రామంలో, ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఆదేశాల మేరకు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సి. హెచ్. చంద్రశేఖర్, ఉద్యాన అధికారి పి. మోహన్ కృష్ణ, గ్రామ ఉద్యాన సహాయకులు జి. విజయ్ కుమార్, శివ, అలాగే లక్ష్మీ బాలాజీ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా, మొత్తం 1,700 ఆయిల్ పామ్ మొక్కలను ఆరుగురు రైతులకు పంపిణీ చేశారు. ఈలోగా 8 హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కల నాటకం పూర్తయింది. కార్యక్రమంలో సుమారు 50 మంది రైతులు హాజరై చురుకుగా పాల్గొన్నారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, సంరక్షణ సూచనలు, అలాగే ఉద్యానవన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం వంటి అంశాలను జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సమగ్రంగా వివరించారు.

# విద్యార్థుల వికాసానికి ఆరోగ్యం ప్రధానం

## రాష్ట్ర వ్యాధినిరోధక టీకాల అధికారిని హరిణిదేవి



భోగాపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్: విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులను అటు ఉపాధ్యాయుల్లోనూ చొరవ ఉండాలని అప్పుడే వారి విద్యా వికాసం ఎంతో ఉన్నతంగా మారుతుందని రాష్ట్ర వ్యాధినిరోధక టీకాల అధికారిని హరిణిదేవి అన్నారు. మంగళవారం భోగాపురం మండలం పోలిపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వైద శ్రీరాములు ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికారిని హరిణి దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని భవిష్యత్తులో మీరంతా శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారిని అచ్యుతకుమారి, డి.పి.హెచ్.ఎన్.ఓ శాంత కుమారి, పోలిపల్లి వైద్యాధికారులు ప్రవంతి, లక్ష్మణ, హెల్త్ సూపర్వైజర్ రాణి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగనాథన్ 133వ జయంతి వేడుకలు



తెర్లాం ఆగస్టు 12 మేజర్ న్యూస్: గ్రంథాలయ ఉద్యమకారుడు దివంగత నేత ఎస్ .ఆర్ .రంగనాథన్ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమ పోరాట యోధులు ఈయన ప్రధముడని అని ఈయన జన్మదినాన్ని జాతీయ గ్రంథాలయ పాలకుల దినోత్సవం గా గుర్తించారని ఆయన పేర్కొన్నారు. ఈయన గ్రంథాలయ అభివృద్ధికి సమాజ నిర్మాణ నిర్మాణానికి ఎంతో కష్టపడి అభివృద్ధి పథంలో భాగస్వాములు అయ్యారని ఆయన అన్నారు. అతని ఉద్యమ స్ఫూర్తి ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు

# ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

## డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు




భోగాపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఉండే ప్రతి మహిళ ఒక పారిశ్రామిక వ్యాప్తంగా ఎదగాలని అప్పుడే ప్రతి రంగం కూడా అభివృద్ధి చెందుతుందని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పాణి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం భోగాపురం మండల కేంద్రంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘ ఉత్పత్తి మేళాను ఆయన సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన వస్తువులను, వాటి తయారీ విధానాన్ని, మార్కెట్లోకి తీసుకెళుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే రుణాలను మంజూరు చేస్తామని చేసే వృత్తిలో మరింతగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవణమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏపీఎం జగదీష్, ఏవో కామేశ్వరరావు, సీసీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే

# మానసిక పరిమళాలు

### కార్పొరేట్ పాఠశాలకు దీటుగా కొవ్వాడ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి చర్యలు

### ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో కోట్ల రఘు



పూసపాటిరేగ, ఆగస్టు 12, మేజర్ న్యూస్: ఆరోగ్యంతోనే విద్యార్థుల మానసిక వికాసం పెంపొందిస్తుందని జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు పేర్కొన్నారు. మండలంలోని కొవ్వాడ పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల రఘు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రఘు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. అందులో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఆల్బెండజోల్ మాత్రల ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలంతా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు పంచాయతీని ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నట్లు, అదేవిధంగా స్వచ్ఛ జలాల ద్వారా ప్రజలకు తాగునీరును అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల దశనుంచే క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పంచాయతీలో మినీ స్టేడియంను నిర్మించిన విషయాన్ని ఈ సందర్భంగా సర్పంచ్ రఘు గుర్తు చేశారు. అదేవిధంగా కొవ్వాడ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అంతర్జాతీయ ప్రమాణాలకు శాసించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు వారికి కావలసిన ఆర్థిక సహకారాన్ని అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా రఘు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ గౌరవించాలి



భోగాపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్: జాతీయ జెండాను ఎప్పుడైతే మనం గౌరవిస్తామో, అప్పుడే మన దేశాన్ని మన కుటుంబాన్ని గౌరవించే వారముగా ఉంటామని డిఆర్డిఏ వెలుగు పీడీ శ్రీనివాసరావు పాణి అన్నారు. మంగళవారం భోగాపురం వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పిడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలుగు కార్యాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్ మీదుగా ర్యాలీగా జాతీయ రహదారి వరకు వెళ్లి జాతీయ జెండా విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి కుమారస్వామి, తాసిల్దార్ రమణమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏవో కామేశ్వరరావు, ఏపీఓ భాగ్యలక్ష్మి, ఏపీఎం జగదీష్ కుమార్, సీసీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో దూసుకుపోతున్న వైసిపి నాయకులు



బొబ్బిలి, ఆగస్టు 12, మేజర్ న్యూస్: బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు దూసుకుపోతున్నారు. వీరికి ప్రజలనుంచి అనూహ్య స్పందన వచ్చిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 27వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు గారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు అమలు చేయడం లేదని వాటిని అమలు చేసే వరకు నిలదీస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ సుంకరపల్లి వాసంతి, మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు, మాజీ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ మెంబర్ తూముల భాస్కరరావు, బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకరరావు, వివిధ వార్డు ఇంచార్జ్ లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడి ఉదారత



భోగాపురం, ఆగస్టు 12, మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో అదే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు లోచర్ల రమణబాబు ఉదారత చాటుకున్నారు. 110మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసి తాను పనిచేసిన ఈ పాఠశాలలో తన జ్ఞాపకాలు పదిలం కావాలని కోరారు. ఈ నెలలోనే పదవీ విరమణ పొందుతున్న రమణబాబు ఇటు ఉపాధ్యాయులతో అటు విద్యార్థులతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉండేందుకు క్రీడా దుస్తులు తోడవ్వాలని ఆకాంక్షించారు. వీటిని ప్రధానోపాధ్యాయులు వి.అప్పన్న చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి సూర్యనారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి దానం వెనక ఉన్న" బంధం" బుట్ట దాఖలు

**- సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది - ప్రతి పక్షంలో ఉంటే నీతులు - అధికారంలో ఉంటే కబ్జాలు - పెదముషిడివాడలో బయట పడుతున్న ఓ నాయకుడి అసలు బాగోతం**



**పరవాడ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెదముషిడివాడలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దానం చేసిన ఓ నాయకుడు బాగోతం బుట్ట దాఖలు అయింది. సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్న రీతిలో ఉంది ఆ నాయకుని తీరు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న ఆ నాయకుడు. ప్రభుత్వం భూమి దానం వెనక ఉన్న" బంధం" కాస్త బుట్ట దాఖలు అయ్యింది. కట్ చేస్తే నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మైకుల ముందు శ్రీరంగనీతులు అధికారంలోకి వచ్చాక చాటుమాటున కంత్రీ పనులు. గత ఐదేళ్లు పార్టీ శ్రేణులను రెచ్చగొట్టి అక్రమార్కులపై ఉసిగొల్పిన ఆ నాయకుడు నేడు అదే వైసీపీ అక్రమార్కులతో చేతులు కలిపి భూ కబ్జాలకు ద్వారం తెరిచాడు. ఇంకేముంది విలువైన ప్రభుత్వ భూములు పేదల ముసుగులో అన్యాక్రాంతం అవుతున్నాయి. సర్వే నంబర్ 367లో సుమారు నాలుగు సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కూటమి నాయకుడు తన అనుచరుడికి కట్టపెట్టాడు. ఇంకేముంది చక చక ఆ నాయకుడు అనుచరుడు పక్కా భవనానికి నాంది పలికాడు. విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన రెవిన్యూ అధికారులు కూటమి నాయకుడి ఒత్తుళ్లకు తలొగ్గారు. దీంతో విలువైన ప్రభుత్వ భూమి కాస్త అన్యాక్రాంతమయింది. ప్రభుత్వ భూముని దానం చేసిన తన అనుచరుడికి ఆ నాయకుడికి ఉన్న "బంధం" ఏంటో రెవెన్యూ అధికారులకే ఎరుక. అదే సామాన్యులే ఎవరైనా ప్రభుత్వ భూములు చిన్న రేకు షెడ్ వేసుకుంటే ఆగ మేఘాల మీద వాలి పోయి వాటిని తొలగించేంతవరకు నిద్రపోని రెవెన్యూ అధికారులు పలుకుబడి ఉన్న నేతల తాలూకా అనధికార నిర్మాణాలను అడ్డుకోవడంలో మీన మీసాలు లెక్కిస్తున్నారు . ఇప్పటికైనా రెవిన్యూ ఉన్నతాధికారులు పెద ముసిడివాడ రెవిన్యూ పరిధిలో జరుగుతున్న భూ కబ్జాలపై దృష్టి పెట్టి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని స్థానిక కోరుతున్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం




**మునగపాక, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ శాంతి సౌందర్య జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్నారు, పి హెచ్ సి ఆవరణలో, అంగన్వాడి కేంద్రంలో, పాటపల్లి కస్తూరిబాయ్ పాఠశాలలో 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఆల్బెంజ్జోల్ మాత్రలను భోజనం చేసిన తర్వాత దగ్గరుండి డాక్టర్ విమలగిరి ఆధ్వర్యంలోపర్యవేక్షించి వేయించారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ దేవకాంత, హెల్త్ సూపర్వైజర్ ఎం నాగేశ్వరరావు, పీహెచ్సీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బి. కింతాడలో పొలంబడి కార్యక్రమం



**దేవరాపల్లి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో స్థానిక సర్పంచ్ బూరె బాబురావు అధ్యక్షతన మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి ఎల్. వై కాంతమ్మ కొమర బాబురావు అనే రైతు పొలంలో వరి నాట్లును సందర్శించి అందుబాటులో ఉన్న రైతులతో పొలంబడి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులందరికీ అన్ని రకాల వ్యవసాయ పంటలపై సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, వాతావరణం బట్టి తీసుకోవలసిన మెలకువలు పై అవగాహన కల్పించి తగు సూచనలు, సలహాలు చేశారు. రైతులందరూ వ్యవసాయ శాఖ ద్వారా అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అన్ని రాయితీలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, ఏ ఈ ఓ ఎస్ కిరణ్ కుమార్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**సబ్బవరం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** సబ్బవరం లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు ఆల్బెండజల్ మాత్రలను పిల్లలకు పంపిణీ చేయడంజరిగినది ,పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో నులిపురుగులుఏ విధంగా శరీరాన్ని క్షీణింప చేస్తాయో తెలియజేసి,ఆల్బెండజల్ మాత్రలను వాటి యొక్క ప్రయోజనాన్ని వైద్యులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో కే శివ ప్రసాద్ , మరియు డాక్టర్ సిహెచ్.ఆశ మరియు వై.స్వర్ణలత సిహెచ్ఓ మరియు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం



**దేవరాపల్లి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని దేవరాపల్లి ప్రభుత్వ ఆరోగ్య వైద్యాధికారిణి ఈ పూజ్య మేఘన అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం నులుపురుగులు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారిణి, ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఉమ సమక్షంలో విద్యార్థులందరికీ మాత్రలు మింగించారు. అదేవిధంగా ఎంపీపీ 2 హెచ్ సి పాఠశాలలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎం. ఆనంద్, హెల్త్ సూపర్ వైజర్ జి. పుష్పరాజు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**అచ్చుతాపురం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జాతీయ నులుపురుగుల (అనీమియా) నివారణ దినోత్సవం సందర్భంగా హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హైస్కూలు, తిమ్మరాజుపేట అంగన్వాడి సెంటర్ మరియు ప్రాథమిక పాఠశాల కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రాష్ట్ర కన్సల్టెంట్ డాక్టర్ ఎస్. శాంతి సౌందర్య సందర్శించి, నిర్వహణ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు.డాక్టర్ ఎస్. శాంతి సౌందర్య మాట్లాడుతూ, పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎనీమియా ప్రధాన కారణమని, దీన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రెండుసార్లు ఆరు నెలల నుండి 19 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలకు ఆల్బెంజోల్ మాత్రలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సమర్ధవంతంగా కొనసాగాలని ఆమె కోరారు.వైద్యాధికారి డాక్టర్ డి. రవిబాబు పేర్కొన్నారు, "మా పరిధిలో 26 అంగన్వాడి సెంటర్లు, 29 పాఠశాలల్లో మొత్తం 3116 మందికి మాత్రలు పంపిణీ చేస్తున్నాము." కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి లక్ష్మీకాంతం సూర్యనారాయణ, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ సన్యాసిరావు, ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, పర్యవేక్షకులు సునీత, ఉమా, మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది గణేష్, ఇందిరా లక్ష్మి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి ధ్యేయం



**మునగపాక, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండలం లోని ఒంపోలు గ్రామంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. శచిదేవి మంగళవారం సందర్శించారు,మహిళల తో సమావేశమై 2.0 మన డబ్బులు మన లెక్కలు లో కార్యక్రమం లో భాగంగా ఒంపోలు గ్రామంను పైలట్ ప్రాజెక్టు పరిధిలో కి తీసుకొని గ్రామంలో ఉన్న స్వయం సహాయక సంఘాలు అన్ని ప్రతి నెల సమావేశాలు పెట్టుకొని పుస్తక నిర్వహణ చేసుకుని మొబైల్ ఫోన్ లో నమోదు చేసిన వెంటనే ప్రతి మహిళ కి వారి వారి ఫోన్ లకు మెసేజ్ అలర్ట్ వస్తుందని దాని ఎవరి డబ్బులు ఎంత ఉంది అనేది సభ్యులకు తెలుస్తుందని చెప్పడం జరిగింది,, అలాగే ప్రతి మహిళా జీవనోపాధి మెరుగు పరచడానికి కొత్త కొత్త వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పడం జరిగింది, ప్రస్తుతం ఉన్న రోజుల్లో ప్రతి ఒక్కరు ప్రపంచంతో పోటీ పడాలని ముందు ముందు కొత్త కొత్త టెక్నాలజీ లు వస్తున్నాయి వాటి అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం బాలరాజు, సీసీలు వేణు రామకృష్ణ, వివో ఏ చిన్నమ్మలు మహిళల అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర అడ్డుకోవడం దారుణం



**ఆమదాలవలస, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** శాంతియుతంగా రాహుల్ గాంధీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర అడ్డుకొని రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే గొంతుకను అడ్డుకోవడమే అని కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ధ్వజమెత్తారు. ఆమదాలవలస పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో జరిగిన అవకతవకలు, దొంగ ఓట్లు అలాగే పోలింగ్ శాతం గణనీయంగా పెరగడంపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి వేస్తున్న పునాది అని ఆయన చేస్తున్న పోరాటానికి దేశ మొత్తం మద్దతు తెలియజేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడి హోదాలో పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ వరకు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలో 300 మంది ఎంపీలకు పైగా మద్దతు తెలియజేశారని అలాగే ఆయన చేస్తున్న పాదయాత్రకు దేశవ్యాప్తంగా సంఘీభావం తెలియజేశారని అటువంటి ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రపై బిజెపి ఎన్నికల కమిషన్ కుటిల బుద్ధి చూపించి రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని, ఇండియా కూటమి నాయకులను ఎన్నికల కమిషన్ వద్ద అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని తెలిపారు. ఎన్నికల సంఘం, బిజెపి ఎందుకు రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలకు భయపడుతున్నారు. వారు తప్పు చేయనట్లయితే రాహుల్ గాంధీ ప్రెస్ మీట్ పెట్టిన వెంటనే ఎన్నికల కమిషన్ వారి వెబ్ సైట్ లో డేటాను ఎందుకు తొలగించారు. నిజంగా వారు ఎటువంటి అవినీతి చేయకపోయి ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి పోలింగ్ శాతం ఎందుకు పెరిగిందో ఎన్నికల కమిషన్ వివరించాలి అంతేగాని ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని ఆయన ధ్వజమెత్తారు. ఈరోజు జరుగుతున్న ఈ పోరాటం కేవలం మొదలు మాత్రమే అని ముున్ముందు ఎలాంటి పోరాటాలు మరెన్నో దేశవ్యాప్తంగా విస్తృతం చేసి బిజెపి ఎన్నికల కమిషన్ చేస్తున్న అక్రమ ఓటు చోరీని బహిర్గతం చేసేలా మరిన్ని ఆధారాలు సేకరించి రాహుల్ గాంధీ దేశ ప్రజలకు తెలియజేసి వీరి కుటిల బుద్ధిని ప్రజలకు వివరిస్తారని తెలియజేశారు. ఏది ఏమైనా మన దేశం ప్రజాస్వామ్య దేశం మనదేశంలో ప్రతి ఒక్కరికి వాక్ స్వాతంత్రం, స్వేచ్ఛ మన రాజ్యాంగం మనకి కల్పించిన హక్కు. మన రాజ్యాంగం మనకి కల్పించిన హక్కుని ఈ కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని, నియంతలకు ఏనాడు మన దేశంలో తావులేదు అని, ఈ నియంత కూడా ఎన్నేళ్లు కొనసాగదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరం లాంటివి..

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.



**నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పద్మావతి జూనియర్ కళాశాలలో జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర నైపుణ్య సంస్థ వారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తుందని, విద్యార్థులకు చదువుతోపాటు స్కిల్ ఉండాలని సూచించారు. ప్రభుత్వం యువతలో నైపుణ్యాల పెంపొందించేందుకు జిల్లాల్లో 8 నైపుణ్య అభివృద్ధి కేంద్రాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.నేడు జరుగుతున్న జాబ్ మేళాలో 11 కంపెనీలు సంబంధించిన వారు 500 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్, తహసిల్దార్ టి సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు యవతీ,యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫార్మేట్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ..



**నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మడపం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఫార్మేటివ్ వన్ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు మంగళవారం పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. ఫార్మేట్ పరీక్షలను ప్రభుత్వం అందించిన అసెస్మెంట్ బుక్ లోను మాత్రమే విద్యార్థులందరూ రాయాలని, సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యుత్ మోటార్ల చోరీ దొంగలు అరెస్ట్

**పద్మనాభం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాల్లో విద్యుత్ మోటార్ల చోరీకి పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్థానిక క్రైమ్ పోలీసులు తెలిపారు. వారు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి . పాండ్రంగి గ్రామంలో గత నెల 16వ తేదీన రాత్రి అర్ధరాత్రి సమయంలో నాలుగు విద్యుత్ మోటార్లు చోరీకి గురైనట్లు స్థానిక విద్యుత్తు ఏ ఈ ఏ. జగన్మోహన్ రావు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని, అందిన ఫిర్యాదు మేరకు స్థానిక క్రైమ్ సీఐ సారథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్ తమ సిబ్బందితో విచారణ చేపట్టుగా, ఈనెల 10వ తేదీన తనకు జిల్లా పరిషత్ అతిథి గృహం సమీపంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోను తీసుకుని విచారణ చేపట్టామని అనంతరం వారి దగ్గర 25 కేజీల కాపర్ వైరు, ఐదు కేజీల అల్యూమినియం స్వాధీనం చేసుకుని ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు స్థానిక క్రైమ్ పోలీసులు తెలిపారు.

## ఆరోగ్యానికి నులిపురుగుల మందు దివ్య ఔషధం..



**నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు పాల్గొన్నారు. విద్యార్థుల చేత నులి పురుగుల నివారణ మందులను మింగించారు. ప్రతి విద్యార్థి తప్పానిసరిగా నులిపురుగుల మందులు వేసుకోవాలని, విద్యార్థుల పెరుగుదలకు, ఆరోగ్యాన్ని దెబ్బతీసే నులిపురుగుల నివారణకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని, అన్ని రోగాలను నిర్మూలించే శక్తి ఈ మందులకు ఉందని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రోహిణి, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది ఆశా వర్కర్ పాల్గొన్నారు..

# రైతు కంట కన్నీరు.. కూటమి నేతలు సంబరాలు..

**- ఎరువులు, సాగునీటికై ఎదురుచూపు.**

**- అన్నదాత సుఖీభవ అంటూ కూటమి అపహాస్యం..**

**- వైసీపీ ఎంపీపీ లు మండిపాటు......**



**నరసన్నపేట, ఆగస్టు 12 మేజర్‌న్యూస్:** ఒక వైపు ఖరీఫ్ సీజన్లో విత్తనాలు, ఎరువులు,సాగు నీరు దొరకక రైతులు అల్లాడుతుంటే, మరోవైపు కూటమి నేతలు ట్రాక్టర్లపై సంబరాలు చేసుకోవడం అమానుషమని, రైతులను అపహాస్యం చేయడమే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎంపీపీలు చెప్పారు. మంగళవారం నరసన్నపేట వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎంపీపీలు ఆరంగి మురళీధర్, వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు, చింతు రామారావు, గుప్త, జలుమూరు మండల అధ్యక్షులు కనసు సీతారం, లుకలాపు రవి మండిపడుతూ గత ఏడాది రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ నిధులు పూర్తిగా నిలిపేశారన్నారు. ఈ ఏడాది కేవలం రూ. 5 వేలే ఇచ్చి రైతుల కష్టాలపై పూసగుచ్చినట్టు చేస్తున్నారనీ మండిపడ్డారు. ఒక సంవత్సరం రైతుకు అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా, ఇచ్చిన 5000 కు ఊరంతా ర్యాలీలు తీయడం రైతుల అవమానం చేయడమే అని ఘాటుగా ప్రతిస్పందించారు .వరి మద్దతు ధర పూర్తిగా చెల్లించలేదు.ఎరువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. రైతులకు సకాలంలో ఎరువులు దొరకడం లేదని, వర్షాభావం, సాగు నీటికై ఇబ్బందులు పడుతుంటే, కరువు కాటేస్తుందేమో అని భయపడుతుంటే, ఈ పరిస్థితుల్లో ఐదు వేల రూపాయలతో హంగామా చేయడం రైతుల రక్తంపై పూల మాల వేసుకున్నట్టే అని వారు దుమ్మెత్తిపోశారు. ర్యాలీలు మాని రైతులను ఆదుకోవాలని, రైతుకు మేలు చేసి సంబరాలు చేసుకోవాలని సూచించారు.

## అంగన్వాడి పోస్టు ధనికులకి పేద మహిళకు న్యాయం ఎప్పుడు?

**28 రోజులుగా ఆకలితో పోరాటం చేస్తున్న మంత్రి సునీత!**




**అచ్చుతాపురం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** "పేదకు రావలసిన అంగన్వాడి పోస్టుడబ్బున్న వాళ్ల జేబులోకి వెళ్లిపోయింది" అంటూ తిమ్మరాజపేట గ్రామానికి చెందిన మంత్రి సునీత కేకలు వేస్తున్నారు. నియామకాన్ని పారదర్శకంగా జరిపించాల్సిన అధికారులు కంచె చేనును మేసినట్టుగా తప్పుడు త్రోవ తొక్కారని ఆమె ఘాటుగా విమర్శించారు. తన హక్కును తిరిగి సాధించుకోవాలనే పట్టుదలతో మంత్రి సునీత గత 28 రోజులుగా తిమ్మరాజపేటలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. "న్యాయం జరిగేంత వరకు ఈ దీక్ష ఆగదు ఆకలి చంపినా, అన్యాయానికి తలవంచను" అంటూ ఆమె హుమ్మారమిస్తున్నారు. ప్రజలు, స్థానిక సంఘాలు ఈ అంశంపై స్పందిస్తూ "పేద హక్కులు ఇలా లాక్కుంటే, ప్రభుత్వంపై విశ్వాసం ఎక్కడ?" అని ప్రశ్నిస్తున్నారు.

## జిందాల్ కంపెనీకి మునగపాక చెత్త తరలింపు



**మునగపాక, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తడి పొడి చెత్త కేంద్రం వెనుక గ్రామంలో ఉన్న చెత్తను స్టాక్ పాయింట్ గా వినియోగిస్తున్నారు, సర్పంచ్ దిమ్మల అప్పారావు నేతృత్వంలో మంగళవారం విశాఖపట్నం కాపులుప్పాడ జందాల్ కంపెనీకి సుమారు10 పెద్ద లారీలతో చెత్తను తరలిస్తున్నారు, మండలంలో 26 పంచాయతీలలో చెత్త వేసుకోవడానికి స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో , మునగ పాక పంచాయతీని ఆదర్శంగా తీసుకుని మిగతా పంచాయతీలు చేయాలని ప్రజల కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేష్, పంచాయతీ సిబ్బంది ఆళ్ల వీరు నాయుడు,త్రిమూర్తులు, పారిశుధ్య సిబ్బంది గణపతి,వినోదు, సూరప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను అకస్మికగా తనిఖీ చేసిన పిడి సూర్య లక్ష్మి



**నర్సీపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ నర్సీపట్నం పరిధి లో ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ నర్సీపట్నం లో ఉన్న శివపురం 1 మరియు 2 అంగన్వాడీ కేంద్రము లను మంగళవారం పిడి. సూర్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ తనిఖీలలో కార్యకర్తలకు అంగన్వాడీ కేంద్రములలో ప్రీ స్కూల్ నిర్వహణ మరియు అనుబంధ పోషకాహార పంపిణిలపై తగు సూచనలు చేసి ప్రీ స్కూల్ పిల్లలను పెంచాలని చెప్పారు. టీచర్లు బాధ్యతగా పనిచేసే పిల్లలను పెరిగేలాగా ప్రోత్సహించాలని తెలిపారు తదనంతరం బాలసదానం సందర్శించారు . కార్యక్రమం లో సి డి పి ఓ జి వి రమణి సూపర్ వైజర్స్, పాల్గొన్నారు.

## చినపూడి నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

**జనాల్ మానేజర్‌కి వినత పత్రం అందజేసిన నిర్వాసితులు**



**అచ్యుతాపురం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** చినపూడి గ్రామంలో భూములు సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు పనులు కల్పించాలని ఈరోజు ఏపీఐఐసీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి జోనల్ మేనేజర్కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం నాయకులు ఆర్ రాము ,సిఐటియు కన్వీనర్ కే సోమినాయుడు మాట్లాడుతూ చినపూడి గ్రామంలో నిర్వాసితులు భూములు కోల్పోయి ఉన్నారు వీరి భూముల్లో నేడు ఇతర ప్రాంతాల నుండి వచ్చి భూములు కోల్పోయిన నిర్వాసితులకు పనులు ఇవ్వకుండా బలవంతంగా పనులు చేయడం అన్యాయమని గ్రామం చుట్టూ భూములు కోల్పోయి తీవ్ర వాయు కాలుష్యం తో రకరకాల రోగాలతో మంచినీరు, ఉపాధి లేక భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్యాకేజీలు ఇచ్చారు తప్ప నేటికీ ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం అన్యాయమని వీరి న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇప్పుడు జరుగుతున్న పనుల్లో తక్షణం పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, మహేష్ ,రాహుల్, నిర్వాసితులు, మహిళలు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్‌లు అన్ని ఇళ్ల పైన అమర్చుకోవాలి

**ఈపీడీసీఎల్ ఎస్ ఈ ప్రసాద్**



**రావికమతం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** సోలార్ రూఫ్ టాప్ లు ప్రతి ఒక్కరూ ఇళ్ల పైన అమర్చుకోవాలని అనకాపల్లి జిల్లా ఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎస్ ఈ ప్రసాద్ కోరారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో సోలార్ రూఫ్ టాప్ ఆవశ్యకతపై ఏర్పాటుచేసిన వినియోగదారుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు వినియోగానికి సరిపడా స్థాయిలో జల విద్యుత్, అణు విద్యుత్ ఉత్పత్తి సాధ్యపడలేదన్నారు. ఈ నేపథ్యంలో సౌర విద్యుత్ ఉత్పత్తి పైన దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దీనికోసం ఇళ్ల పైన ఏర్పాటు చేసుకునే సోలార్ రూఫ్ టాప్ తో పాటు ఇతర పరికరాలకు కేంద్ర ప్రభుత్వం భారీగా సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. దీనికోసం పోస్ట్ ఆఫీస్ విద్యుత్ సబ్ స్టేషన్, సచివాలయాలలోను దరఖాస్తు చేయవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ అప్పారావు, మాడుగుల సబ్ డివిజన్ ఏడి సురేష్, స్థానిక ఏ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కోసం ఎన్.ఎం యు ఏ ధర్నా




**నర్సీపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నర్సీపట్నం డిపోలో ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గేటు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నర్సీపట్నం డిపో అధ్యక్ష కార్యదర్శులు శంకర్రావు, జి ఎస్ నారాయణ, రీజనల్ అధ్యక్షులు ఆర్ఎన్ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వివిధ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో మంగళవారం బుధవారం రెండు రోజులపాటు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ డి ఏ లు ఇవ్వాలని, ఆర్టీసీ స్థలాలు ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చేవిదానం ఆపాలని, స్టీల్ సిటీ డిపోను వేరే చోటకు తరలించే విధానం ఆపాలని, పదోన్నతులు కల్పించాలని, ఖాళీలను భర్తీ చేయాలని, పి ఆర్ సి కమిటీని నియమించాలని తదితర ముఖ్యమైన 11 డిమాండ్ల సాధన కోసం ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌ను అకాస్మిక తనికి

**జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్**





**అచ్యుతాపురం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారు ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పెండింగ్ కేసుల స్థితిని పరిశీలించారు. పరిశ్రమలలో జరిగే ప్రమాదాలు మరియు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు కంపెనీల్లో సేఫ్టీ ట్రైనింగ్ జరుగుతున్న విధానము మరియు ఏదైనా ప్రమాదాలు జరిగితే త్వరితగతిన సహాయక చర్యలు మరియు స్పందించే విధానంపై సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు –డ్రంకెన్ డ్రైవింగ్, అతి వేగం, హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాద ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) వద్ద నిబంధనల అమలు వంటి అంశాలపై కఠిన ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని ఆదేశించారు. నేర నివారణ చర్యలలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల అరికట్టుకు ఆకస్మిక/డైనమిక్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ పరిశీలన, కేసుల పురోగతిపై సూచనలు నేరాల అరికట్టుకు గస్తీ ముమ్మరం చేయాలని, అనుమానాస్పదంగా సంచరించే వారిని ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా తనిఖీ చేయాలని సూచించారు. శాంతి భద్రతలను కాపాడేందుకు రౌడీ షీటర్లు, చెడు నడవడిక కలిగిన వారిపై ప్రత్యేక నిఘా మరియు వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రోత్సాహం, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ఇన్‌స్పెక్టర్ నమ్మి గణేష్, ఎస్సైలు జి.సుధాకర్, ఎం.వెంకటరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిశా నుండి తమిళనాడుకు తరలిస్తున్న గంజాయి

**- కొత్తూరు మండలం మాతల వద్ద పోలీసులు పట్టివేత**

**- మీడియా సమావేశంలో వెల్లడించిన డి యస్ పి లక్ష్మణరావు**



**కొత్తూరు, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ఒడిశా నుండి తమిళనాడు కు ఆరాష్ట్రానికి చెందిన మహాలింగం సూర్య అనేవ్యక్తి అక్రమంగా గంజాయి తరలిస్తుండగా మాతల గ్రామ సరిహద్దు లో కొత్తూరు సి ఐ చింతాడ ప్రసాదరావు, యస్ ఐ అహమ్మద్ అమీర్ అలీ తమ సిబ్బంది తో పట్టుకొన్నట్లు టెక్కలి డి యస్ పి దాసరి లక్ష్మణరావు మంగళవారం మీడియా సమావేశం లో వెల్లడించారు. కొత్తూరు సర్కిల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడు మహాలింగం సూర్య నుండి వద్ద నుండి సుమారు ఏడు కిలోల గంజాయి స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు డి యస్ పి లక్ష్మణరావు వెల్లడించారు. ఒడిశా నుండి అక్రమంగా తరలిస్తున్న గంజాయి తమిళనాడు లో ఒక బడా వ్యాపారికి అమ్ముతున్నట్లు వెళ్ళడైందని అన్నారు.ఒడిశా నుండి తమిళనాడు కు భారీ ఎత్తున గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించామని, ప్రత్యేక నిఘా పెట్టి పట్టుకొనేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాలో ఒడిశా తో తమిళనాడు కు లింకేజి ఉన్నట్లు తెలిపారు.సీజ్ చేసిన గంజాయినిపరీక్షలు కోసం ఎక్సైజ్ లేబొరేటరీ పంపించనున్నట్లు తెలిపారు. చాకచక్యం పట్టుకొన్న సి ఐ , యస్ ఐ, మరియు సిబ్బందికి రివార్డుల కోసం జిల్లా పోలీస్ సూపరెండెంట్ సిఫార్స్ చేయనున్నట్లు డియస్పి లక్ష్మణ రావు వెల్లడించారు. నిందితుణ్ణి కోర్టు కు రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు. యువత చేడు అలవాట్లకు దూరంగా ఉండాలని ,ఎవరైనా గంజాయి , మాదక ద్రవ్యాలు తరలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, చాకచక్యంగా పట్టుకొన్న సి ఐ, యస్ ఐ లు, సిబ్బంది ని డియస్పి అభినందించారు. మీడియా సమావేశం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు వలన ఉపయోగాలు



**సారవకోట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం మంగళవారం బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2145 మంది పిల్లలను గుర్తించగా 2130 మంది పిల్లలకు ఆల్బెండజోల్ 400ఎంజి నులిపురుగుల నివారణ మాత్రలు వేయించారు ఈ మాత్రలు వేసుకోవడం వలన శారీరక ఎదుగుదల మరికొన్ని ఉపయోగాలు గురించి వైద్యులు జి సుస్మిత వివరించారు అలాగే ఏమాత్రం వలన మరికొన్ని ఆరోగ్య విషయాలు గురించి వివరించారు ఆరోగ్యం పట్ల కలిగిన నష్టాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డి సుధారాణి వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## పులివెందులలో టీడీపీ అరాచకం...

**ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న టీడీపీ**




**పాతపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** పులివెందుల, ఒంటిమిట్టలో ఈ ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ అరాచకం సృష్టించింది, జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్‌లో టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి మండిపడ్డారు. టీడీపీ గూండాలు పోలింగ్ కేంద్రాల్లో దౌర్జన్యానికి పాల్పడి, వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపించేశారని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలను అడ్డుకున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఇలాంటి నీచ రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. "ఈ ఎన్నిక ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. జెడ్పీటీసీ అభ్యర్థిని కూడా ఓటు వేయకుండా అడ్డుకోవడం టీడీపీకే చెల్లింది," అని అన్నారు. టీడీపీ, పోలీసులు కలిసి కుట్ర పన్ని, వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. టీడీపీ ఓటర్లు మాత్రమే ఓటు వేసేలా ప్లాన్ చేసుకుని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. నంద్యాలలో కూడా చంద్రబాబు ఇలాంటి దౌర్జన్యాలకే పాల్పడ్డారని గుర్తుచేశారు. ఇంతటి దుర్మార్గంగా ఎన్నికలు ఎన్నడూ జరగలేదని అన్నారు. బ్యాలెట్ ఓటింగ్‌లోనే ఇంత అరాచకం చేస్తే, ఈవీఎంలు అయితే మరింత దారుణంగా వ్యవహరించేవారన్నారు. కేవలం పులివెందులలో గెలిచానని చెప్పుకోవడం కోసమే చంద్రబాబు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**పలాస, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. జె.వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పి.మధు నేతృత్వంలో "హర్ ఘర్" తిరంగా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం నుండి ఇందిరా గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది పాల్గొని దేశభక్తిని చాటిచెప్పారు.ఈ ర్యాలీతో ప్రతి ఇంటి పైన త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా దేశ స్వాతంత్ర్యానికి గల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యం అని వివరించారు.మన పూర్వీకులు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ,యువతలో దేశభక్తి మేల్కొలిపే ప్రయత్నం చేశారు.ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పి.మధు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భారతదేశ సమైక్యతకు,సార్వభౌమత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.ప్రతి పౌరుడు దేశభక్తితో త్రివర్ణ పతాకాన్ని గౌరవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి రావు,ఐక్యుఏసి కోఆర్డినేటర్ పి వెంకట రమణ,సైన్స్ విభాగ అధ్యక్షులు శ్రీనివాస్ పట్నాయక్ మరియు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 145 మందికి ఉద్యోగాలు...




**నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జీవితంలో ముందుకు వెళ్లాలంటే వచ్చిన ప్రతి అవకాశాన్ని పట్టుకోవాలని, ఉద్యోగమే భవిష్యత్తుకు బాటవుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నరసన్నపేట పద్మావతి జూనియర్ కాలేజీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 11 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా, మొత్తం 331 మంది యువత హాజరయ్యారు. వారిలో 145 మందిని వివిధ కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ %-% గతంలో కంపెనీల కోసం తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కంపెనీలే అభ్యర్థుల వద్దకు వచ్చి ఎంపిక చేస్తున్నాయని చెప్పారు. కళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్ యువతలో నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ ఏ రంగంలో అవకాశం వచ్చినా దూరం పట్టకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణమనాయుడు, మండల రెవెన్యూ అధికారి బి.సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్లు పాగోటి రామచంద్రరావు, పల్లి సూరిబాబు, వ్యక్తిత్వ వికాస నిపుణులు మాకెన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరలోవ కొండ చుట్టు గల భూములు వెబ్ లెండ్‌లో చేర్చించాలి!



**వి.మాడుగుల, ఆగస్టు12, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ఒమ్మలి, జగన్నాదపురం, కృష్ణాపురం,మరియు,రావికమతం మండలం కొమిరి గ్రామాల్లో 6 వ విడత భూ పంపిణీలో ఉరలోవ కొండ 450 మందికి పట్టాలు ఇచ్చిన భూములకు సర్వేనెంబర్లు సరి చేసి వెంటనే వెబ్ లెండ్ లో నమోదు చేయాలని కోరుతూ మంగళవారం విజయవాడ (అమరావతి)లో ఆంధ్రప్రదేశ్ వ్యసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వి,వెంకటేశ్వర్లు,వ్యసాయకార్మికసంఘం అనకాపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న వ్యసాయ కార్మికసంఘం వి,మాడుగుల మండల కార్యదర్శి కె భవాని తదితరులు సిసిఎల్ శ్రీ జి, జయలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు,అకాపీని పత్రికలకు విడుదల చేసారు 6.వ విడత భూపంపిణీలో ఉరవ కొండ చుట్టు వందలాది మంది పెదలకు గిరిజనులకు ధళితులకు నాటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు పట్టాలు ఇచ్చిన సర్వే నెంబర్లు గల ఏ భూములు వెబ్ ల్యాండ్ లో నమోదు అవ్వ లేదన్నారు, పట్టాలు ఇచ్చిన సర్వేనెంబర్లు కు పెదలు సాగులో ఉన్న సర్వే నెంబర్లుగల భూములకు సంభంధం లెదని తెలిపారు దీని వలన పట్టాదార్లు అందరు తీవ్ర ఆందోళన చేందుతున్నారని తెలిపారు,రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలు వలన పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీంతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు, స్కీములు అమలు కావడం లేదన్నారు. 2016 వ సంవత్సరం నుండి అనేక పర్యాయాములు వి మాడుగులం తహశీల్దార్ కు జిల్లా కలెక్టర్ కు గ్రామాల్లో జరిగిన రైవెన్యూ సదస్సుల లోను అనేక సార్లు ధరఖాస్తులు పెట్టుకు న్నారని తెలిపారు, దీంతో జిల్లా కలెక్టర్ అమరావతి సిసిఎల్ కు.సమస్య పరిష్కారం కోసం వ్రాయడం జరిందన్నారు ఇప్పటికైనా,వెంటనే సర్వే నెంబర్లు సరి చేసి వెబ్ లెండ్ లో వెంటనే నమోదు చేయాలని ఇప్పటికె సాగులో ఉండి పట్టారు ఇవ్వని వారి అందరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు, ఇప్పటికే పట్టాలు ఇచ్చిన పేదలు అందరు ఈ భూములు తప్ప మరి ఏ ఇతర భూములు లేవని తెలిపారు ఈభూముల పై అదార పడ్డ పేదలు అందరు ఇప్పటికే గత నాలబై సంవత్సరాలుగ సాగులో ఉన్నారని తెలిపారు ఈభూముల్లో జీడీ మామిడి ఇతర పంటలు పండించు కుంటు జీవ నోపాధి పోందుతున్నారని తెలిపారు,ఇప్పకైనా సిసిఎల్ గారు స్పందించి వెంటనే పేదలకు ఇచ్చిన భూములు అన్ని సర్వే నెంబర్లు సరిచేసి వెబ్ లెండ్ లో నమోదు చేయాలని వినతి.పత్రంలో వారు పేర్కొన్నారు.

## నులిపురుగుల మాత్రలు పంపిణీ



**తగరపువలస, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్ర డాక్టర్ కొప్పల సుస్మిత ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల చిట్టివలస నందు 250 మంది విద్యార్థులకు డీవార్మింగ్ డే సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ప్రతి ఒక్కరికి వేశారు. పట్టణ ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ వై.హరి ఏ.ఎన్.ఎం పి.రమణకుమారి, ఆశా వర్కర్ సిహెచ్. కుసుమ కుమారి, కె.విమల లు ప్రతి విద్యార్థి టాబ్లెట్ బాగా నమలి మింగి నీరు తాగించారు.తర్వాత రెండు గంటలపాటు విద్యార్థులందరినీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.ఎస్.వి.వి.పి.డి జె.స్వామి, ఉపాధ్యాయులు ఎస్.జగదీష్, రెడ్డిపల్లి అప్పలరాజు, సత్యలక్ష్మి, బలరాం, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌గా కుమారస్వామి బాధ్యతల స్వీకరణ



**అరకులోయ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల తహసిల్దార్ గా కె. కుమారస్వామి బాధ్యతలు స్వీకరించారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన సోమవారం సాయంత్రం తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించే ముందు నూతన తహసిల్దార్ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రంలో హెచ్ డి టి గా పనిచేసిన ఆయన పదోన్నతిపై ఇక్కడ తహసిల్దార్ గా నియమితులయ్యారు. ఇంతవరకు ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన వెంకట అప్పారావు పెందుర్తికు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ కె.కుమారస్వామి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అందరి సహాయ,సహకారాలతో రెవిన్యూ,భూ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలపై నేరుగా తనను కలిసి పరిష్కరించుకోవచ్చునని తహసిల్దార్ కె.కుమారస్వామి తెలిపారు.

# అప్పాలుకు రవిబాబు పరామర్శ



**అరకులోయ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి.అప్పాలుకు ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు మంగళవారం పరామర్శించారు. వైద్యాధికారుల సూచనల మేరకు నివాస గృహం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శెట్టి. అప్పాలు ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్సీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి స్వగ్రామం బెంజిపూర్ కు పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వెళ్లిన ఎమ్మెల్సీ శెట్టి. అప్పాలుకు ధైర్యం నూరిపోసి త్వరగా కోలుకోవాలన్నారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చెట్టి.వినయ్ శెట్టి. అప్పాలుకు పరామర్శించిన విషయం పాఠకులకు విధితమే.పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో పాల్గొన లేక పోతున్నారు.శెట్టి.అప్పాలుకు ఎమ్మెల్సీ తో పాటు పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు పాంగి. చిన్నారావు,గుడివాడ. ప్రకాశరావు,బూర్జ.సుందర రావు,గోపాలరావు, పెద్దమజ్జి అర్జున్,ప్రసాద్, గురు, బేషు, సాగర.రామారావు,ఎల్. సీతారాం, గురుమూర్తి, సుబ్బారావు,పైడయ్య, సింహాద్రి,బాబురావు,ధర్మ, అప్పన్న,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ దినోత్సవం

### ఎస్. ఆర్.రంగనాథన్ జన్మ దినోత్సవ



**సారవకోట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నేడు శాఖా గ్రంథాలయం పాతపట్నం నందు గ్రంథాలయ శాస్త్ర పితామహులు గ్రంథాలయ ఉద్యమకారులు శ్రీ రంగనాథన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమము గ్రంథాలయ అధికారిని శ్రీమతి డి సాయమ్మ అధ్యక్షతన జరుగుగా ముఖ్య అతిథులుగా చిన్నపిల్లల వైద్యులు మరియు సి.హెచ్.సి. సూపరిండెంట్ శ్రీ డాక్టర్ జి. వేణుగోపాల్, విశ్రాంత మండల అభివృద్ధి అధికారి శ్రీ సలాన చిరంజీవులు పాల్గొనగా, విశిష్ట అతిథులుగా విశ్రాంత గ్రంథాలయ అధికారి కాలరాజు ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు రామరాజు గారు పాల్గొన్నారు. మొదటిగా డాక్టర్ వేణుగోపాల్ విశ్రాంత ఉపాధ్యాయులు రామరాజు గారు ఎస్సార్ రంగనాథన్ చిత్రపటమునకు పూలమాలంకరణ గావించారు అనంతరం శాఖా గ్రంథాలయ ఆవరణలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటుచేసిన ఎస్సార్ రంగనాథన్ విగ్రహానికి విశ్రాంతి ఎంపీడీవో సలాన చిరంజీవులు మరియు విశ్రాంత గ్రంథాల అధికారి కాళ్ళ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు ,అనంతరం గ్రంథాలయ అధికారిని డి సాయమ్మ ఎస్ ఆర్ రంగనాథన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో శాఖగ్రంథాలయ అధికారిని మరియు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అతిధులు విశ్రాంత ఉత్తమ గ్రంథాలయ అధికారిని కాలరాజు వారిని సాలువతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు మాట్లాడుతూ ఎస్సార్ రంగనాథన్ గ్రంథాలయం చేసిన సేవలు గురించి మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్ర పితామహులుగా గ్రంథాలయ ఉద్యమంలో చేసిన సేవలు మరియు గ్రంథాలయం అభివృద్ధి గురించి పంచ సూత్రాల గురించి కోలన్ క్లాసిఫికేషన్ గురించి తెలియజేశారు.. గ్రంథాల అధికారులు డి సాయమ్మ మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో అనేక పోటీలకు అవసరమైన పుస్తకాలు ఉన్నవని వాటిని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమము గ్రంథాలయ అధికారిని వారి వందన సమర్పణతో ముగిసినది పాఠకులు దుర్గారావు, నవీన్, వెంకట్ ,చలపతి, చిరంజీవి, పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ దినోత్సవ వేడుకలు



**అరకులోయ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం జరిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు సూచనల మేరకు కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది కలిసికట్టుగా గ్రంథాలయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల భవనంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జ్ డాక్టర్ సుభాన్ పట్నాయక్, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాకుళం పేరుకు తొలి శాసన సాక్ష్యం వెలుగులోకి



**శ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జిల్లా ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఈ సందర్భంలో, జిల్లా చరిత్రకు సంబంధించిన ఒక అద్భుతమైన శాసన సాక్ష్యం వెలుగులోకి వచ్చింది. ఈ శిలా శాసనంలో, ప్రాచీనకాలంలో శ్రీకాకుళం పేరుగా "సికకోలీ గడ" (సీకౌలమ్ కోట) అని ఉన్నట్లు గుర్తించారు. ఈ శాసనాన్ని, పర్లాకిమిడి వాసి అయిన స్వతంత్ర పురాభిలేఖ సోదకుడు( ఎపిగ్రఫిస్ట్ ), బిష్ణు మోహన్ అధికారి గారు గుర్తించి చదివారు. బిష్ణు ఇప్పటివరకు బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని పలు ప్రాచీన దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో లభ్యమయ్యే రాతి, చెక్క, లోహ శాసనాలను అధ్యయనం చేసి, సుమారు 200 శాసనాలు డీసైఫర్ చేశారు. ఆగస్టు 10వ తేదీ, ఆదివారం, శ్రీకాకుళంలోని పలు ప్రముఖ దేవాలయాలను సందర్శించిన బిష్ణు, పట్టణం గుజరాతి పేటలోని శ్రీ ఉమా లక్ష్మీశ్వరస్వామి ఆలయంలో గర్భగుడి ముందు ఉన్న రాతి స్తంభాలపై 65 పంక్తుల ఒడియా భాషా శాసనాన్ని పరిశోధించి, పూర్తిగా చదివి అర్థం చేసుకున్నారు. ఈ శాసనం క్రీ.శ. 1690 ఏప్రిల్ నాటిది (నేటి నుండి 335 సంవత్సరాల క్రితం). "శ్రీకాకుళం ఈ మధ్య 75 ఏళ్ల జరుపుకోవడానికి సిద్ధమవుతుండగా, ఈ కనుగొనికతో ఈ పేరు కనీసం మూడు శతాబ్దాల క్రితమే వినియోగంలో ఉన్నట్టు స్పష్టమవుతోంది" అని బిష్ణు తెలిపారు. ఆయన ఇప్పటివరకు శ్రీకాకుళం జిల్లాలోనే 20కి పైగా శాసనాలను డీసైఫర్ చేశారు. "ఇది శ్రీకాకుళం పేరుకు లభించిన మొదటి స్పష్టమైన శాసన సాక్ష్యం" అన్నారు. శాసనాన్ని చదవడం, ఎస్టాంపేజ్ (నకలు ప్రతులు) తయారు చేసే సమయంలో, బిష్ణుతో పాటు అరవింద్ సింగ్, జగ్గు బాయ్, మరియు చక్రవర్తి రావు పాల్గొన్నారు. ఈ శుభవార్త విన్న ఆలయ అర్చకులు మరియు స్థానిక ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, దీన్ని తమ వారసత్వం మరియు ఆలయ చరిత్రకు గర్వ కారణంగా భావించారు. ఈ ప్రాముఖ్యమైన శాసనం 17వ శతాబ్దానికి చెందిన ఒక చారిత్రక రాజకీయ సంఘటనను కూడా నమోదు చేసింది. మహారాజా ప్రతాప బిశ్వంభర దేవ (సూర్యవంశీ శంకర వంశం, నందాపురం) చికాకోలులోని ముస్లిం పాలకులను ఓడించి, కుతుబ్‌షాహీలు (చికాకోలు)తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో నందిగ్రాం, బొంటలకోడూరు, నరసన్నపేట ు ఈ మూడు గ్రామాల ఆదాయాన్ని ఉమా లక్ష్మీశ్వరస్వామి ఆలయానికి కేటాయించగా, బంగారం, ఆవులు కూడా విరాళంగా ఇచ్చారు. ఈ ఆదాయంతో ఆలయ ప్రోక్షణ, సేవా-అర్చన కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే ఆ సేవా హక్కులను ఆలయ అర్చకులకు జీవితాంతం ఇచ్చినట్లు శాసనం పేర్కొంటుంది. చివర్లో సంస్కృత శ్లోకాలు ఉండటం వల్ల దీనికి సాహిత్య, భక్తి పరమైన విలువ కూడా ఉంది. ఈ శాసనంలోని మొదటి 20 పంక్తులు మాత్రమే ఇటీవల INTACH ప్రచురించిన "రెలిక్స్ ఆఫ్ కలింగ" పుస్తకంలో (రచయిత దీపక్ కుమార్ నాయక్) బిష్ణు సహకారంతో వెలువడ్డాయి. ఇప్పుడు, ప్రొఫెషనల్ ఎస్టాంపేజ్ తో మొత్తం 65 పంక్తుల పూర్తి పఠనం పూర్తయి, శ్రీకాకుళం ప్రస్తుతాన్ని దాని గొప్ప కలింగ వారసత్వానికి అనుసంధానిస్తోంది. చరిత్రను తెలుసుకోవడానికి బిష్ణు మోహన్ చేస్తున్న కృషిని స్థానిక ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి పరిశోధనకు ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాలలో ఆయనే ఏకైక ఎపిగ్రఫిస్ట్. అదే రోజు ఉదయం శ్రీకూర్మనాథ ఆలయంలో జరిగిన శ్రీకూర్మం మూరల్స్ బుక్ లాంచ్ సందర్భంగా అనేకమంది కళాకారులను కలసి, ఆలయంలో ఉన్న ఇంకా చదవని (Undeciphered) శాసనాలపై కూడా అధ్యయనం ప్రారంభించారు. పూర్తి పరిశోధన చేసిన తర్వాత వాటి వివరాలను కూడా అందిస్తామని తెలిపారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం..

**- బిప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్**

**- బివాష్ యువర్ హాండ్స్ డెమో**



**పోలాకి, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన జీవన సరళకి నులిపురుగుల నివారణ ఎంతగానో దోహదపడుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు ఆరు నెలలకు ఒకసారి వినియోగించుకోవాలని పిల్లలు ఆరోగ్యం మన భవిష్యత్తు కాబట్టి నులిపురుగులను ఆల్బెండజోల్ మాత్రల ద్వారా తరిమికొడదాం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలాకి ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. ఈ మేరకు డి వర్మింగ్ డే పురస్కరించుకొని ఆగస్టు 12న పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డా. నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి ఆధ్వర్యంలో ఈ రోజు అనగా 12 ఆగస్టున ఆల్బెండజోల్- 400 మిల్లీగ్రాముల మాత్రలు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నర్సింగ్, బిఈడి, మరియు పాలిటెక్నికల్ కాలేజీల తో పాటు అన్నీ అంగన్వాడీ సెంటర్లలో ఉచితంగా ఇవ్వబడినవని డా రవికుమార్ అన్నారు. 1-2 సంవత్సరాల వయసు గల పిల్లలకు 1/2 మాత్ర, 2-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు 1 మాత్ర ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాములు ఇవ్వడం జరిగిందని 12వ తారీఖున హాజరు కాని పిల్లలకు మరల 20/08/2025 తేదీన ఇవ్వబడుననీ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 సెక్రటేరియట్ లలో 62 ప్రభుత్వ మరియు మూడు ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు మూడు జూనియర్ కళాశాలలు 65 అంగన్వాడి సెంటర్ల పరిధిలో 7776 మందికి ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేశారు. 7888 లక్ష్యం కాగా 7776 మందికి అనగా దాదాపు 98 శాతం మందికి వీటిని పంపిణీ పూర్తి చేసామని వివరించారు. ఆల్బెండ జోల్ మాత్రలు వినియోగం ద్వారా ఎటువంటి దుష్పరిణామాలు కలగలేదని వివరించారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలు రక్తహీనతను నివారించుననీ, శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడుననీ ఈ సందర్భంగా అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా నులిపురుగుల సంక్రమణలను తగ్గించడానికి నివారించవలసిన సూత్రాలగా గోళ్లను చిన్నవిగ ,శుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పుడు మరిగించి చల్లార్చిన శుభ్రమైన నీటిని త్రాగవలెననీ, ఆహారంపై మూతలు ఉంచవలెననీ, కూరగాయలు పండ్లను శుభ్రమైన నీటితో కడగాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచవలెననీ, బయటకు వెళ్లేటప్పుడు చెప్పులను విధిగా ధరించవలెననీ, ఆరుబయట మలవిసర్జన చేయరాదనీ, ఏదైనా తినకముందు, తిన్న తరువాత మరుగుదొడ్లను వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవలెననీ ఈ సందర్భంగా ఆరోగ్య విద్య పరంగా తెలియపరిచారు. ప్రత్యేకంగా నులిపురుగుల దినోత్సవం నాడు హ్యాండ్ వాష్ ఆవశ్యకతను వివరించారు ఈ సందర్భంగా చాలా రకాల వ్యాధులకు చేతులు పరిశుభ్రంగా లేకపోవడమే ప్రధాన కారణమని భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత కచ్చితంగా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని ఇందుమూలంగా తెలియజేశారు. హ్యాండ్ వాష్ అనేక వ్యాధుల నుంచి విద్యార్థులను కాపాడటానికి ఒక అద్వితీయ శక్తిగా పరిమించగలరని ఇందుమూలంగా తెలియజేశారు.ఈ సందర్భంగా పోషకాహార మాసోత్సవాలు మరియు డి వార్మింగ్ డే సంబంధించి ఏర్పాటు చేసిన మానవహారం మరియు నులిపురుగుల ఆకృతిలో విద్యార్థుల తో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శ్రీమతి శారద ప్రిన్సిపల్ కేజీబీవీ కళాశాల, ప్రియాంక పిఈటి అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది, శ్రీమతి మోహిని శ్రీ మంగం శేఖర్ బాబు వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## పలాస ప్రభుత్వ కళాశాలలో సిక్కోలు వజ్రోత్సవ పోటీలు



**పలాస, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** జిల్లా వజ్రోత్సవాలను పురస్కరించుకుని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయి వజ్రోత్సవ పోటీలు నిర్వహణ మంగళవారం జరిగింది. నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు వ్యాసరచన,వకృత్వ, చిత్రలేఖనం పోటీలకు హాజరయ్యారు.ఈ పోటీల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలు ఈనెల 14న శ్రీకాకుళంలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహామూర్తి తెలిపారు.జిల్లా కలెక్టర్ మరియు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాలతో ఈ పోటీల నిర్వహణ జరిగిందని ప్రిన్సిపల్ వివరించారు.

## గ్రామాల్లో పరిశుధ్య పనులు నిర్వహించండి




**కోటబొమ్మాళి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో గ్రామాల్లో వైరల్ వ్యాదులు విరివిగా వ్యాప్తి చెందడంతో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పారిశుద్యపనులు నిర్వహించాలని మండల ఎంపీడీవో కె. ఫణీంద్ర కుమార్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలో గల 38 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రపరచి, బ్లీచింగ్ చల్లించాలని, దోమల నివారణకు మందును అన్ని చోట్ల పిచకారి చేయాలని ఆయన సూచించారు. అనంతరం దోమల నివారణ మందులను కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జే. అనందరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ మేయర్‌ను కలిసిన గంకల కవిత



**అక్కయ్యపాలెం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ఇటీవల నూతనంగా స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన గంకల కవిత అప్పారావు యాదవ్ మంగళవారం పెందుర్తిలో మేయర్ పీలా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ ను సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జీవీఎంసీ 48వ వార్డు అంతా కూడా కొండవాలు ప్రాంతంతో కూడి ఉందని,కొండవాలు ప్రాంతం కావడంతో అనేక సమస్యలు ఏర్పడి ఉన్నాయని గంకల కవిత అప్పారావు యాదవ్ మేయర్ కు వివరించారు. వార్డు అభివృద్ధికి సహకరించాలని, కొండవాలు ప్రాంతంలో ఉన్న పలు సమస్యలకు ప్రత్యేక నిధులు కేటాయించి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని మేయర్ ను కోరారు. 48 వ వార్డులో పర్యటన చేసి ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించాలని మేయర్ ను గంకల కోరారు.ఈ విషయంపై మేయర్ పేలా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని, కూటమి ప్రభుత్వ హయాంలో నగర అభివృద్ధి తధ్యమన్నారు.నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు విశాఖ నగర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, స్థాయి సంఘంలో ప్రతి అంశం అభివృద్ధి కొరకు ప్రాధాన్యత ఇస్తూ క్షుణ్ణంగా చర్చ జరిగేలా చూడాలని సూచించారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భముగా ఫుట్ బాల్ లీగ్ ప్రారంభం



**భీమిలి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, స్నిగ్ధశ్రీదేవి ఫుట్ బాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ నార్త్ ఏసీపీ అప్పలరాజు, మరియు భీమిలి సి ఐ ఆఫ్ పోలీస్ శ్రీ తిరుమల రావు విచ్చేసినారు. ఈ రోజు జరిగిన మ్యాచ్ లో భీమిలి జట్టు వీస్ విజ్జు జట్టు కొమ్మాది, పాల్గొనగా 4:1 స్కోర్ తో భీమిలి జట్టు విజేత గా నిలిచింది. ఈ కార్యక్రమం లో కె సూర్య నారాయణ మూర్తి, కె వి భానోజీరావు, కె శ్రీనివాసరావు, గంటా నూకరాజు, 3వ వార్డ్ కార్పొరేటర్ అప్పలకొండ, మైలపల్లి షణ్ముఖరావు, అతిలి చిన్నబాబు, అక్కరమాని చిన్నబాబు, అశేష ప్రజానీకం పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ని కలిసిన కటు మూరి సతీష్



**అక్కయ్యపాలెం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మంగళవారం తాడేపల్లి లోని పార్టీ కార్యాలయం లో విశాఖపట్నం జిల్లా వై ఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు కె కె రాజు తో,డిప్యూటీ మేయర్ కటమూరి సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.ఇటీవల జరిగిన స్టాడింగ్ కమిటీ ఎన్నిక పట్ల వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం వై ఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు కే కే రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, పార్టీ నేతలను, కార్యకర్తలు ను అభినందించారు.

# నిస్వార్థ పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం అల్లూరి

**- అట్టహాసంగా అల్లూరి విగ్రహావిష్కరణ**

**- విగ్రహాన్ని ఆవిష్కరించిన జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు, మాజీమంత్రి బాలరాజు**



**చింతపల్లి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నిస్వార్థ పోరాటానికి నిలువెత్తు నిదర్శనం అల్లూరి సీతారామరాజు అని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి శాసన సభ్యుడు పంచకర్ల రమేష్ బాబు, మాజీమంత్రి పసుపు లేటి బాలరాజు లు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గా ల ఆశాజ్యోతి, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు విగ్రహ ప్రతిష్ట కార్య క్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పంచకర్ల రమేష్ బాబు ముందుగా స్థానిక గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి డిగ్రీ కళాశాల విద్యార్థి ని, విద్యార్థులతో కలసి ర్యాలీ గా కళాశాలకు చేరుకున్న వారు కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీ తా రా మ రా జు నిలువెత్తు విగ్రహాన్ని ఆ వి ష్క రి ం చా ర ు. విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అల్లూరి నడ యాడిన నేలగా చరిత్ర పుట లకు ఎక్కిన చింతపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అల్లూరి విగ్రహం నెలకొల్పడం సంతోషకర మన్నారు. ఈ ప్రాంతీయుడు కానప్పటికీ బ్రిటీష్ పాలకుల నుంచి అణగారిన వర్గాల గిరిజనులకు విముక్తి కలిగిం చాలనే ఏకైక లక్ష్యంతో నిరక్ష రాస్యులైన అమాయక గిరిజనులలో పోరాట స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అణగారిన వర్గాల కోసం పోరాడి బ్రిటిషర్ల తూటాలకు ప్రాణా లర్పించిన త్యాగశీలి అల్లూరి సీతా రామరాజు అన్నారు.అటువంటి దేశభక్తి గల వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. అలాగే అల్లూరి సీతారామ రాజు విగ్రహం కళాశాల ప్రాంగణంలో ఉండడం అదృష్టం అన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా బోధిస్తే ప్రతి విద్యార్థి అల్లూరి సీతారామ రాజు యొక్క చరిత్రను తెలుసుకోవడమే గాక భావితరాలకు ఆయన స్ఫూర్తి దాతగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమం లో అరకు పార్ల మెంట్ ఇంచార్జ్, పాడేరు నియోజక వర్గ సమన్వయ బాధ్యు డు ఒంపూరు గంగులయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థు లతో కలసి ముఖ్య అతిథులు దింసా నృత్యం చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదే క్రమం లో కళాశాల హిస్టరీ అధ్యాప కుడు నాగేశ్వరరావు ప్రదర్శించి న అల్లూరి సీతారామరాజు ఏకపాత్రా భినయం ఆకర్షించింది. ఈ సందర్భం గా ప్రభు త్వ డిగ్రీ కళాశాలకు అల్లూ రి ప్రధాన అనుచరుడైన గా%శీ% గంటం దొర పేరు పెట్టాలని ఉపాధ్యాయు లు, స్థానికులు వారి దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం పెందుర్తి శాసన సభ్యుడు పంచకర్ల రమేష్ బాబు, మాజీమంత్రి పసుపు లేటి బాల రాజు, ఒంపూరు గంగులయ్య, అల్లూరి సీతా రామరాజు ముని మనవడు రామరాజు లను కళాశాల యాజమాన్యం దుస్సాలువాలతో ఘనంగా సత్కరించింది. అదే క్రమంలో కళాశాల మైదానంలో విగ్రహం నెల కొల్పేందుకు కళాశాల యాజ మాన్యంతో కలసి ఆర్థిక సహకారం అందించిన దూన బోయిన రమణను ముఖ్య అతిధు లు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



**అరకులోయ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర అన్నారు.చంద్రబాబు సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నదాత సుఖీభవను పురస్కరించుకుని అరకు లోయలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ట్రాక్టర్లతో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు.గిరిజన రైతులతో కలిసి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు.స్థానిక ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్ వద్ద ప్రారంభమైన అన్నదాత సుఖీభవ ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు ముస్తాబు చేసిన ట్రాక్టర్లను నడుపుతూ అన్నదాత సుఖీభవ ర్యాలీను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన రైతు సంబర సభలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ రైతు ఖాతాలో కూటమి ప్రభుత్వం మొదటి విడతగా 7వేల రూపాయలు జమ చేసిందన్నారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శెట్టి. బాబురావు, ఎల్.మహాదేవ్, బొరిబొరి.లక్ష్మి, విజయనిర్మల,దామోదర్, త్రినాథ్, కిల్లో.నాగరాజు, సాయిరాం,ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు సిఐటియు నేతల అభినందనలు




**అరకులోయ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** రాజీలేని పోరాటంతో గ్రాట్యూటీ,మెటర్నటీ లీవ్ సాధించుకున్న ఆశా కార్యకర్తలకు అల్లూరి సీతారామరాజు జిల్లా సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) మంగళవారం అభినందించింది.ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘం భవనంలో సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు,జిల్లా అధ్యక్షుడు బి.సి. హెచ్.పడాల్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రకరకాల పోరాటాలు, నిరసనలతో తమ డిమాండ్లను ఆశా కార్యకర్తలు సాధించుకున్నారన్నారు. గ్రాట్యుటీ180 రోజులు, మెటర్నటీ లీవ్,62 సంవత్సరాలకు రిటైర్మెంట్ జీవో నెంబర్ 94ను ఆశా కార్యకర్తలు పట్టుదలని విక్రమార్కుడిలా సాధించుకున్నారని వారు పేర్కొన్నారు.180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు,రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల పెంపు, ఏడాదికి 5,000 రూపాయలు చొప్పున గరిష్టంగా1,50,000 రూపాయల గ్రాట్యుటీలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 94 ను విడుదల చేయడం పట్ల అల్లూరి జిల్లా సిఐటియు నేతలు వి. ఉమామహేశ్వరరావు,బి.సి. హెచ్.పడాల్ హర్షం వ్యక్తం చేశారు.

# నులిపురుగులను నులిమేద్దాం

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్ టి ఆర్ మునిసిపల్ హై స్కూల్ లో జరిగిన మాత్రలు పంపిణీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనతతో నీరస పడతారని, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలకు గురవుతారని తెలిపారు. గత రెండు వారల నుంచి విద్యార్థులకు, పిల్లల తల్లిదండ్రులకు, సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఇవ్వబడే అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చునని అన్నారు. జిల్లాకు ఆల్బెండజోల్ 400మి.గ్రా టాబ్లెట్స్ 5,03,800 వచ్చాయన్నారు. ఈ టాబ్లెట్స్ జిల్లాలో మండల పరిధిలో పి.హెచ్.సి.వైద్యాధికారి, ఎం.పి.డి.ఒ., ఎం. ఇ.ఒ., సి.డి.పి.ఒ. మరియు సి.ఆర్.పి. ల పర్యవేక్షణలో అన్ని పాఠశాలలకు మరియు అంగన్వాడి కేంద్రాలుకు 8వ తేది నాటికి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షకుడుగా నియమించడం జరిగినదన్నారు. ఈ మాత్రలు వేసుకొనడం వలన ఏవిధమైన ఔషధ దుష్పరిణామాలు ఉండవని, ఒకవేళ ఔషధ దుష్పరిణామాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న పి. హెచ్.సి వైద్యాధికారిని సంప్రదించవలెనన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొంత మంది పిల్లలు కొన్ని కారణాలు వలన ఆల్బెండజోల్ 400మి.గ్రా టాబ్లెట్ తీసుకోకపోయినట్లయితే మళ్ళీ వారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా ఆఫీసర్ డా బి. మీనాక్షి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. అనిత, డిపిఓ ఇ. వెంకటరావు, మలేరియా మేనేజర్ అప్పలనాయుడు, మెడికల్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, ఆషా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ..



జలుమూరు, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: మండలంలోని అంతర్జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా జలుమూరు పీహెచ్సీ పరిధిలో 5756 పిల్లలకు నులిపురుగులు మాత్రలు వేయడం జరిగిందని వైద్యాధికారి జి సుజాత తెలిపారు. అదేవిధంగా అచ్యుతాపురం పిహెచ్సి పరిధిలో 1550, సైరిగా%శీ% పిహెచ్సి పరిధిలో 1985 (98/) మందికి నూలు పురుగుల మందులను మంగళవారం ఆయా వైద్యాధికారులు పూజారి సుజాత, గురునాథరావు విద్యార్థులకు వేసినట్లు తెలిపారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో వైద్యాధికారిని జి సుజాత పిల్లలకు నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు, ఎంఈఓ 2 ఎంవివిస్ ప్రసాదరావు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఓటర్ లిస్టులు మున్సిపల్ కార్యాలయాలలోనే..

## పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు



పలాస, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ఇకపై ఓటరు లిస్టులు పురపాలక సంఘ కార్యాలయంలో తయారవుతాయి అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కమిషనర్ మరియు డైరెక్టర్, పురపరిపాలన శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, విజయవాడ వారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా ఓటర్ల జాబితా తయారి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో తాను పాల్గొనడం జరిగిందని, ఈ శిక్షణా కార్యక్రమంలో ఇక ముందు ఫోటో ఓటర్ లిస్టులు మున్సిపల్ కమిషనర్ లాగిన్ లోనే తయారవుతాయని,అలాగే ముందు ఉన్నట్లుగా జిల్లా కలెక్టర్ వారి లాగిన్ లో కంటిన్యూ అవుతూ,ఇప్పుడు కొత్తగా మున్సిపల్ కమిషనర్ లాగిన్ లో కూడా పోలింగ్ బూత్ వారీగా,వార్డ్ వారీగా, సచివాలయం వారీగా,మున్సిపాలిటీ వారీగా ఓటర్ లిస్టులు తయారవుతాయని కమిషనర్ రామారావు తెలిపారు.

## వాతావరణం మార్పు ప్రభావాలపై అవగాహన




మెలియాపుట్టి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: వాతావరణం మార్పు ప్రభావాల పై కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు..మంగళవారం మెలియాపూట్టి మండలం గొట్టిపల్లి పంచాయతీ మూల నెలబొంతు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా వెలుగు అసోసియేషన్ రిసోర్స్ పర్సన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ... వాతావరణం మార్పు వలన వచ్చే విపత్తులు కోసం, గ్రీన్ హౌస్ ప్రభావం, మరియు కాలనుకుల వ్యవసాయ పద్దతులు లో చిరుధాన్యాలు, మిశ్రమ పంటలు, సేంద్రియ ఎరువు లు, కాషాయాలు, వాడకం, వరి లైన్ షోయింగ్, కాలిబాటలు, మరియు, కూరగాయలు పంటలు, ఆకుకూరలు, పశువులు పెంపకం, నీటి స్టేరీకరణ పద్దతులు కోసం వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ. నాగరాజు, రంగారావు, మరియు మొబైలిజర్స్ కళ్యాణి, హరిచంద్ర రావు,మూలనెలబొంతు, జన్ని పేట, కొత్తపేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 18న వారపు సంత వేలం పాట

కోటబొమ్మాళి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ఈనెల 18న నారాయణవలస వారపు సంతలో అశీలు వసూళ్ల చేసుకొనేందుకు బహిరంగ వేలంపాట స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహిస్తున్నామని ఆసక్తిగల వారు పాల్గొని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాటను సొంతం చేసుకోవాలని ఎంపీడీవో ఫణీంద్రకుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే మూడు సార్లు వేలం పాట నిర్వహించామని, పాటదారులు ఎవ్వరు హాజరు కాకపోవడంతో మరళ ఈనెల 18న బహిరంగ వేలం పాట నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి కూడా ఈనెల 21 నుంచి 31 వరకు కూడా సొంత వేలంపాట నిర్వహించడం పడుతుందని తెలిపారు.

# లక్ష్మీనరసింహ దేవాలయంలో సంకష్టహరి పూజలు



కొత్తూరు, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మహాసింగి లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం లో మంగళవారం వేదం పండితులు రేజేటి గౌరీపతి రావు మంత్రోచ్చరణలతో సంకష్ట హరి పూజలు ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు వేద పండితులు ఆధ్వర్యంలో గణపతి హోమం శాస్త్రోక్తం గా నిర్వహించారు.ఈ సంకష్ట హరి పూజలకు వివిధ గ్రామాలనుండి భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఆలయ నిర్వాహకులు గోగుల ప్రసాద నాయుడు ఏర్పాట్లు చేశారు. పూజలకు వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు అప్తాలామిక్ అధికారి ఇప్పిలి జానకి రామయ్య అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులు రేజేటి గౌరీ పతిరావు ను ఆలయ నిర్వాహకులు గోగుల ప్రసాద నాయుడు సమక్షంలో సన్మానం చేశారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు, ఇప్పిలి జానకిరామయ్య, దేవాలయ పూజారి బాలకృష్ణ, ఆశపు ముకుందరావు, సర్పంచ్ సాదుబాబు, పిన్నింటి రామారావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ ఓ రెడ్ క్రాస్ తలసీమియా బ్లడ్ ట్రాన్స్ఫ్యూజన్ సెంటర్ సందర్శన



శ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు ఇండియన్ రెడ్ క్రాస్ చే నడపబడుతున్న "రెడ్ క్రాస్ తలసీమియా బ్లడ్ ట్రాన్స్ఫ్యూజన్ సెంటర్ ను మంగళవారం సందర్శించినారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ ద్వారా ఈ సమాజానికి ఎన్నో మంచి కార్యక్రమాలను అందిస్తున్నారని, ఇంకా రెడ్ క్రాస్ సేవలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని నవ సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ, ఈ సెంటర్ను మే నెలలో రాష్ట్ర గవర్నర్ చే వర్చువల్ గా, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమక్షంలో ప్రారంభించినారనీ తెలిపారు. ఇప్పటివరకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా 83 మంది తలసీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగిందన్నారు. సంరక్షకులకు భోజనం వసతిని, రవాణా చార్జీలు ఉచితంగా ఇస్తున్నామన్నారు. పిల్లలకు ఉచితంగా మందులు అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు యొక్క తల్లిదండ్రులు, రెడ్ క్రాస్ మెడికల్ అధికారి డా. వి సచిత్ర, రెడ్ క్రాస్ మేనేజర్ గోలివి రమణ, పి సుజాత, ఉమా శంకర్, జగదీష్, ప్రియాంక, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిస్సాన్ మోటార్ ఇండియా కొత్త నిస్సాన్ మాగ్నైట్ కోసం 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళిక




**విశాఖపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నిస్సాన్ మోటార్ ఇండియా కొత్త నిస్సాన్ మాగ్నిట్ కోసం 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికను ప్రారంభించిందని నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరాబ్ వాట్సా తెలిపారు. ఇది ఒక విభాగం మొదటి కస్టమర్ కేంద్రీకృత చొరవ అని, ఇది నాణ్యత, విశ్వసనీయత బ్రాండ్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ విజయం సాధించిన వెంటనే ఈ ప్రణాళిక ప్రకటించబడిందన్నారు. మొత్తం ప్రయాణీకుల భద్రతపై 5 స్టార్ రేటింగ్ సాధించిందని, ఏఓపీ (వయోజన ఆక్యుపెంట్ సేఫ్టీ) పై ఖచ్చితమైన 5-స్టార్ రేటింగ్‌తో ఈ ప్రణాళిక 3 సంవత్సరాల ప్రామాణిక వారంటీని అందిస్తుందన్నారు. ఇది 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళిక యొక్క సౌకర్యవంతమైన ప్రణాళికల ద్వారా విస్తరించబడుతుందన్నారు. ఈ 10 సంవత్సరాల విస్తరించిన వారంటీ ప్రణాళిక వినియోగదారులకు ఎక్కువ విశ్వాసం మరియు మనశ్శాంతిని ఇవ్వడానికి రూపొందించబడిందన్నారు. ఇది నిస్సాన్ యొక్క కస్టమర్ సేవా వాగ్దానంలో భాగం, ఇందులో నిస్సాన్ కస్టమర్లకు స్థిరమైన భవిష్యత్తును విలువ, నమ్మకం మరియు లక్ష్యంగా ఉన్న సేవను కలిగి ఉంటుందన్నారు. ఇది జపనీస్ డీఎన్ఏ, నాణ్యతా ప్రమాణాలు, బలమైన విశ్వసనీయత మరియు ప్రీమియం హస్తకళ మరియు సాంకేతికత యొక్క నిస్సాన్ యొక్క ప్రపంచ వాగ్దానాన్ని బలోపేతం చేస్తుందన్నారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను సైతం ప్రారంభించినట్టు చెప్పారు. నిస్సాన్ యొక్క 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికతో, కస్టమర్లు 10 సంవత్సరాల వరకు పూర్తి మనశ్శాంతిని పొందవచ్చు అని, సమగ్ర కవరేజ్ ఏ నిస్సాన్ అధికారం కలిగిన సేవా వర్క్‌షాప్‌లలో దేశవ్యాప్తంగా నగదు రహిత మరమ్మతులను అందిస్తుందన్నారు. క్లెయిమ్‌ల సంఖ్య లేదా విలువపై పరిమితి లేదని, నిజమైన నిస్సాన్ విడి భాగాలను ఉపయోగించి అధిక నాణ్యత సేవకు హామీ ఇచ్చేటప్పుడు, మరమ్మత్తు ఖర్చులపై గణనీయమైన పొదుపులను నిర్ధారిస్తుందన్నారు. అదనంగా, విస్తరించిన వారంటీ ప్రణాళికను నిస్సాన్ ఫైనాన్స్ ద్వారా కొత్త వాహనం కొనుగోలుతో పాటు సులభంగా నిధులు సమకూర్చవచ్చు అని చెప్పారు. “కొత్త నిస్సాన్ మాగ్నైట్ భారతీయ కస్టమర్లకు నాణ్యత, విశ్వసనీయత, భద్రత మరియు దీర్ఘకాలిక విలువకు చిహ్నంగా ఉద్భవించిందని, మరియు గ్లోబల్ ఎన్‌సిఎపి నుండి ప్రతిష్టాత్మక 5 స్టార్ భద్రతా రేటింగ్‌తో ఉందని అన్నారు.

## ఒప్పో భారతదేశంలో కూలింగ్ ఫ్యాన్‌తో ఉన్న ఏకైక స్మార్ట్‌ఫోన్ విడుదల

### ఒప్పో కే13 టర్బో ప్రో 5జీ, కే13 టర్బో 5జీ

**విశాఖపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ఒప్పో ఇండియా ఒప్పో కే13 టర్బో సిరీస్ 5జీ ని ఆవిష్కరించింది. ఇందులో ఒప్పో కే13 టర్బో ప్రో 5జీ, ఒప్పో కే13 టర్బో 5జీ ఉన్నాయి. భారతదేశంలో అంతర్నిర్మిత కూలింగ్ ఫ్యాన్ లి ను కలిగి ఉన్న మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌ఫోన్ థర్మల్ నిర్వహణలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పాయి. పనితీరు కోరుకునేవారు మల్టీ- టాస్కర్ల కోసం రూపొందించబడిన ఈ సిరీస్ గేమింగ్, భారీ మల్టీ టాస్కింగ్ విస్తరించిన బహిరంగ వినియోగం కోసం ఉద్దేశించబడింది. అధునాతన యాక్టివ్ పాసివ్ థర్మల్ డిజైన్, శక్తివంతమైన ప్రాసెసర్‌లు, 80డబ్ల్యు సూపర్‌వూక్తో కూనడి 7000ఎంఏహెచ్ బ్యాటరీతో అమర్చబడింది. ఫాస్ట్ ఛార్జింగ్, 120హెచ్జెడ్ కంటికి అనుకూలమైన ఈ-స్పోర్ట్స్ లెవల్ ఫ్లాట్ స్క్రీన్, కే13 టర్బో సిరీస్ అత్యంత డిమాండ్ ఉన్న సందర్భాలలో కూడా స్థిరమైన, అధిక-పనితీరు అనుభవాలను అందిస్తుంది, ఇది నేటి డైనమిక్ పనితీరుపై ఆధారపడిన యువతకు ఆదర్శవంతమైన ఎంపికగా నిలిచింది.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**పలాస, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు ఆధ్వర్యంలో జరగగా సీ.హెచ్.ఓ ఎస్.ఈశ్వరమ్మ,ఏఎన్ఎం ఎస్. కృష్ణవేణి,ఆశ కార్యకర్త బి.లక్ష్మి,పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాస రావు దీనిపై అవగాహన కల్పిస్తూ.. నులిపురుగులు నుండి రక్షణ కొరకు గోళ్ళ చిన్నవిగా కత్తిరించుకోవాలని,బహిరంగ మలవిసర్జన చెయ్యకూడదని,మరుగుదొడ్లు వాడాక,భోజనానికి ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని,ఆహారాన్ని కప్పి ఉంచడం,బయట తిరిగేటప్పుడు చెప్పులు,బూట్లు వంటివి ధరించాలని అన్నారు.మంచినీటిని త్రాగడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చెయ్యాలని లేకపోతే నులిపురుగులు మన చిన్నప్రేగుల్లోకి చేరి పోషకాహార లోపానికి కారణం అవుతాయని చెప్పారు.ఆరోగ్యకరమైన పిల్లలు కోసం ఈ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులిపురుగులుని నులిమేద్దాం అని తెలిపారు.పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి ఉపాధ్యాయ సిబ్బంది కె.రమణ, టి.యర్రన్న, పి.సోమేశ్వరరావు,ఎల్.శ్రీదేవి,జి. నిర్మల,సీ.హెచ్.ఉమారావు,వై.కాళిదాసు,జి. గజేంద్ర రావు,టి.కమలకుమారి,ఆర్. ఇంద్రసేనరావు,ఎన్.గౌరీనాయుడు,బి. చంద్రశేఖర్,బి.ఉత్తర కుమారి,జె.నారాయణ, జి.విశ్వనాధరావు,డివిఆర్ సుజాత,పి. చిన్నారావు,బి.సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ సభలో కార్యకర్తల కరువు



**ఆనందపురం, ఆగస్టు 12ం, మేజర్‌న్యూస్:** బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం భాగంగా ఆనందపురం మండలం గంభీరం పంచాయతీలో నిర్వహించిన సభలో ప్రజల హాజరు నిరాశ కలిగించింది. గ్రామ శివారులో బీసీ కాలనీ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన సభకు స్థానికులు పెద్దగా రాకపోవడంతో, కార్యక్రమం తూతూ మంత్రంగానే ముగిసింది. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా పేరుగాంచిన గంభీరంలో వైసీపీ నేతల ప్రసంగాలను గ్రామస్తులు నిరాకరించినట్టు సమాచారం. సభకు కార్యకర్తలు కూడా తక్కువ సంఖ్యలో హాజరుకావడంతో, పై స్థాయి నియోజకవర్గ సమన్వయకర్త స్థానిక నాయకులపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాదరణ లోటు కారణంగా ఈ సమావేశం రాజకీయ చర్చలకు దారితీసింది. వైసీపీకి ఈ పంచాయతీలో మద్దతు లేకపోవడం వల్ల, భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలపై పార్టీ వ్యూహం మారే అవకాశం ఉందని అంచనా. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సిట్రియాన్ ఇండియా కొత్త సిట్రియోన్ సి 3 ఎక్స్‌ని మెరుగైన ఫీచర్స్‌తో లాంచ్

**విశాఖపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** సిట్రియోన్ ఇండియా సిట్రియోన్ 3.0 లో భాగంగా కొత్త ప్లాన్ కి మారుతుంది. అది ఈరోజు కొత్త సిట్రియోన్ సి 3 ఎక్స్ రేంజ్ ని పరిచయం చేసింది. అది దాని ఎస్ యు వి - స్టైలిష్ కార్ యొక్క ఆధునీకరణ ని మార్క్ చేస్తుంది. అది 15 కొత్త తెలివైన ఫీచర్స్ ని కలిగి ఉంటుంది. ఈ సిట్రియోన్ యొక్క కొత్త ఎడిషన్ మెరుగైన సుకర్యాన్ని మరియు భద్రత ని మీ ప్రతి ప్రయాణం లో అందిస్తుంది. దాని విభాగంలో అత్యంత ప్రాప్యత చేయగల సమర్పణగా దాని పోటీతత్వాన్ని కొనసాగిస్తోంది. వినూత్న సాంకేతిక పరిజ్ఞానంలో సిట్రోయెన్ యొక్క ప్రాక్సీ-సెన్స్? పాసివ్ ఎంట్రీ మరియు పుష్ స్టార్ట్ సిస్టమ్ ముందున్నాయిఇది నిజమైన హ్యాండ్స్-ఫ్రీ సౌలభ్యాన్ని అందించే సెగ్మెంట్-బెస్ట్ ఫీచర్. వినియోగదారులు ఇప్పటికీ రిక్వెస్ట్ సెన్సార్‌ను నొక్కాల్సిన సాంప్రదాయ కీలెస్ సిస్టమ్‌ల మాదిరిగా కాకుండా, ప్రాక్సీ-సెన్స్? కీ సమీపంలో ఉన్నప్పుడు వాహనాన్ని స్వయంచాలకంగా అన్‌లాక్ చేయడానికి మరియు మీరు దూరంగా నడిచినప్పుడు దాన్ని లాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. కారును స్టార్ట్ చేయడం స్టార్ట్ బటన్‌ను నొక్కడం మాత్రమే - కీ ఇప్పటికీ మీ జేబులో లేదా బ్యాగ్‌లో సురక్షితంగా ఉంచబడి ఉంటుంది.

## నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణి

### పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరం



**నందిగాం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నందిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నులిపురుగులు నిర్మూలన మాత్రలు పంపిణి చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఆల్బెంజోల్ మాత్రలు వైద్య సిబ్బంది మింగించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది నులి పురుగులు ఎలా ఏర్పడతాయి, వాటితో జరిగే అనర్దాలు అనారోగ్య సమస్యలు వివరించారు. ముఖ్యంగా మలవిసర్జన ఆరుబయట ఎవరు వెళ్లకూడదని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆల్బెంజోల్ మాత్రలు తీసుకోవడం వలన పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వాలు జాతీయ నులి పురుగులు నిర్మూలన దినోత్సవం అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు , ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్దులు ,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన సాడి పద్మా రెడ్డి



**అక్కయ్యపాలెం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ఇటీవలే జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు గారు ఆధ్వర్యంలో ఈరోజు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గారు సాడి పద్మా రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి డిబేట్‌లో గంగోత్రికి ప్రథమ బహుమతి



**శ్రీకాకుళం, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థిని జే. గంగోత్రి (ఫైనల్ బీకాం వొకేషనల్) "ఆర్.టి.ఐ చట్టం - 2025" పై రాష్ట్రస్థాయి డిబేట్ పోటీలో ప్రథమ బహుమతి సాధించింది. ఆర్.టి.ఐ యాక్ట్ ప్రారంభించి 20 ఏళ్ల పూర్తయినసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ పోటీలో, కాలేజీ స్థాయి నుండి ఎన్ఆర్సీ, జోనల్ స్థాయిల్లో విజయం సాధించి, రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ పి. శామ్యూల్ చేతుల మీదుగా బహుమతి స్వీకరించిన గంగోత్రిని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సూర్యచంద్రరావు, కామర్స్ శాకాధిపతి లబ్బ కృష్ణారావు, అధ్యాపకులు లలిత, సంతోషి పట్నాయక్, ఎస్. మాధవీలత, వాణీ కుమారి మరియు సిబ్బంది అభినందించారు.

## విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణి



**వజ్రపుకొత్తూరు, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నులిపురుగులు నిర్మూలన మాత్రలు పంపిణి చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో 19 సంవత్సరాల లోపు 4805 మంది విద్యార్థులకు ఆల్బెంజోల్ మాత్రలు వైద్య సిబ్బంది మింగించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది నులి పురుగులు ఎలా ఏర్పడతాయి, వాటితో జరిగే అనర్దాలు అనారోగ్య సమస్యలు వివరించారు. ముఖ్యంగా మలవిసర్జన ఆరుబయట ఎవరు వెళ్లకూడదని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆల్బెంజోల్ మాత్రలు తీసుకోవడం వలన పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వాలు జాతీయ నులి పురుగులు నిర్మూలన దినోత్సవం అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వాహిని ప్రియాంక, డాక్టర్ వినయ్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### ఎస్ఎస్ఎ ఎపిసి డా. ఎస్. శశిభూషణ్

**శ్రీకాకుళం, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలతో పాటు అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు 25% కోటా కింద రాష్ట్రంలోని ప్రైవేటు, అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో (IB / CBSE / ICSE / స్టేట్ సిలబస్) 1వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి డా. ఎస్. శశిభూషన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఆధార్, ప్రాథమిక వివరాలతో https://cse.ap.gov.inలో రిజిస్టర్ చేయవచ్చునీ, లేదా గ్రామ సచివాలయం, మండల విద్యా వనరుల కేంద్రం, పాఠశాల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునీ, సీట్లను లాటరీ ద్వారా కేటాయిస్తారనీ వివరించారు. పూర్తి వివరాలకు టోల్ ఫ్రీ నంబర్: 1800 425 8599, RTE జిల్లా నోడల్ అధికారి నంబర్ 9440484672 లో సంప్రదించవచ్చని సూచించారు. దరఖాస్తు తో పాటు చిరునామా ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు.

## మున్సిపల్ కో ఆప్షన్ సుజాత గౌరీ త్యాడికి మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు పరామర్శ



**పలాస, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గౌరీ త్యాడి సతీమణి పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యరాలు సుజాత త్యాడి కు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మంగళవారం స్థానిక తిలక్ నగర్ లో గల ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఇటీవల ఆమె గుండెకు సంబంధించిన అనారోగ్య సమస్య ఎదురైనప్పుడు, హుటాహుటిన హైదరాబాదులోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు ఆమె ఆరోగ్యం పై ఆరా తీశారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.తనకు ఉన్న వైఎస్సార్ సీపీ కుటుంబంలో అత్యంత సన్నిహితులైన గౌరీ త్యాడి ఒకరని,భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామని మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్,వైసీపీ నాయకులు కొంచాడ రాజా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెయ్యి తడపనిదే అభివృద్ధి పనులు బిల్లులు మంజూరుకు నోచుకోలేదు

### సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిలదీత




**రావికమతం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం నిధులతో పూర్తిచేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరుకు ఉపాధి హామీ పథకం సిబ్బంది కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ మండిపడ్డారు. ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఈ పనులకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు చెక్ మెజర్మెంట్ పూర్తి చేసి తదుపరి చర్యలుకు ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సిన ఉపాధి హామీ పథకం సిబ్బంది చెయ్యి తడపనిదే ముందుకు కదల లేదని ఆరోపించారు . ఈ విషయమై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో వివిధ ప్రైవేట్ ఎరువులు దుకాణాలలో ఎమ్మార్పీ కి మించి అధిక ధరలు వ్యాపారులు డిమాండ్ చేస్తున్నా వ్యవసాయ అధికారి చోద్యం చూస్తున్నారని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ అధీనంలో కొత్తకోట లో ఉన్న దుకాణాల అద్దె కొరకు బహిరంగ వేలం నిర్వహించాలని ఎంపిటిసి సభ్యుడు దేవా డిమాండ్ చేశారు. మండల పరిషత్ సమావేశాలకు గైర్హాజరవుతున్న అధికారులపై చర్యలు తీసుకోక పోవడంపై సభ్యులు మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎండిఓ ఎన్ సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భార్గవి అమోనియా కంపెనీలో గ్యాస్ లీకేజ్ అరికట్టాలి



**పరవాడ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** మండలంలో గల ఈ బొనంగిలో ఐడియల్ పార్క్ లో భార్గవి అమోనియా కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ అవడంతో సమీపంలో ఉన్న బొద్దపువానిపాలెం గ్రామంలో ప్రజలు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బందులకు గురయ్యారు. భార్గవి కంపెనీ యాజమాన్యం తరచూ రాత్రి వేళల్లో గ్యాస్ విడుదల చేయడం వల్ల శ్వాస కోసం జబ్బులకు గురవుతున్నారనీ .దీనిపైన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు,అలాగే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ దీనిపై సమగ్ర విచారణ చేసి వీటి పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇక్కడి నుంచి ఈ కంపెనీని తరలించాలని ఈ భోనంగి గ్రామ ప్రజలను కాపాడలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ కోరారు. అమోనియా గ్యాస్ లీకేజీ వలన తరచు గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్యాస్ లీకేజీ కి కారణం అవుతున్న పరిశ్రమను తమ గ్రామానికి దూరంగా తరలించాలని ఇ కబో నంగికి కి చెందిన చందక కృష్ణ ఇరోతి రమేశ్ బొద్దపు, శ్రీ నువాసరావు వైసిపి మాజీ మండల అధ్యక్షులు బొద్ధపు చిన్నా రావులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## రాజుల చెరువును పరిశీలించిన సుడా చైర్మన్



**నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని రాజుల చెరువు ప్రాంతాన్ని సుడా చైర్పర్సన్ కొరికాన రవికుమార్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తో కలిసి పరిశీలించారు. రాజుల చెరువును అభివృద్ధిపరిచేందుకు సుడా పరిధిలో ఉన్న అవకాశాలపై చర్చించారు. రాజుల చెరువులోని ఆక్రమణలు, వాణిజ్య సముదాయాలు పరిస్థితులను, కళాశాల రహదారి పరిసర ప్రాంతాలు అభివృద్ధికి గల అవకాశాలు సీనియర్ ఇంజనీర్లతోనూ అధికారులతోనూ చర్చించారు. ఈ పర్యటనలో నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

**రాజుల చెరువు అభివృద్ధి జరిగేనా ::**

వందలాది ఆక్రమణలకు నిలయమైన రాజుల చెరువు అభివృద్ధిపై జనసేన ప్రయత్నం ఫలిస్తుందా? వందలాది ఆక్రమణలకు ఆజ్యం పోసిన రాజకీయ నాయకులు అధికారులు సహకరిస్తారా అనేది పట్టణ వాసుల ప్రశ్న.. ఇప్పటికీ చెరువు గర్భములోను కొనసాగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై గ్రామపంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు ఎటువంటి స్పందన ఉండదు. ఇటీవల జిల్లా కలెక్టర్ రాజుల చెరువు ఆక్రమణ పై ప్రశ్నించడం అందరికీ తెలిసిన విషయమే.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేయించాలి



గరుగుబిల్లి, ఆగస్టు 12, మేజర్ న్యూస్: రక్తహీనత నివారణకు నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు అన్నారు.మండల పరిధిలోని మరుపెంట గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళ వారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేశారు.ఈసంద ర్భంగా ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడుతూ నులిపురుగులువల్ల, రక్త హీనత, పోషకాలు లోపము, ఆకలి మందగించటం, నీరసం, కడుపునొప్పి, విరోచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు.జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవ%శీ% సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు వేయడం ద్వారా రక్తహీనత నివార ణ, పోషకాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం వేడుకలు



తెర్లాం , ఆగస్టు 12, (మేజర్ న్యూస్): జాతీయ నిలుపురుగుల నివారణ దినోత్సవ వేడుకలు తెర్లాం పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో హల్బెండ్ జాల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు విద్యార్థులకు మాత్రలను తాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వలన వచ్చే అనారోగ్య సమస్యలను పైన అవగాహన కల్పించారు. అదేవిధంగా నులిపురుగుల నివారణకు పరిశుభ్రంగా ఉండాలని చేతి గోళ్ళను ఎప్పటికప్పుడు కట్ చేసుకుని పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లను పాటించాలని విద్యార్థులకు సూచించారు .అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారినీ డాక్టర్ రెడ్డి స్వాతి మాట్లాడుతూ నులి పురుగుల వలన కడుపులో నొప్పి ఆహారం సరిగా తినకపోవడం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు .ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 4720 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. ఎన్. ఎం .రమేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహాయ ఆరోగ్య అధికారి బి. భాస్కరరావు ఉపాధ్యాయులు అంగన్వాడీలు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో క్వాలిటీ ద్రవ జీవామృతం తయారీ



బాడంగి, ఆగస్టు12, మేజర్ న్యూస్: మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన రైతు కొల్లి సూర్యనారాయణ పంటపొలాల్లో 100 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతం పిచికారి చేయడం కోసం మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో తయారు చేశారు. ఈ సందర్భంగాఆయన రైతులకు తయారీ విధానం గురించి వివరించారు.100 లీటర్ల నీటిలో మూత్రం 10 లీటర్లు, పేడ 10 కిలోలు, శనగపిండి 2 కిలోలు, బెల్లం 2 కిలోలు, పుట్టమట్టి పిడుగుడు కలిపి, ఏడు రోజుల పాటు రోజూ ఒకే దిశలో కలపాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యే సమయానికి ద్రవం బంగారు పసుపు రంగులోకి మారి, మానిపండు వంటి మృదువైన వాసన వస్తుంది. ఇదే "క్వాలిటీ ద్రవ జీవామృతం" అవుతుందని తెలిపారు 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతం కలిపి వరి పంటపై పిచికారీ చేయాలన్నారు దీని వల్ల నేలలో సూక్ష్మజీవులు సమృద్ధిగా పెరుగుతాయి.పంట ఎదుగుదల మెరుగుపడుతుంది.అధిక నాణ్యత గల ఆహార ఉత్పత్తులు లభిస్తాయి.చీడపీడల నివారణ జరుగుతుంది.దిగుబడి గణనీయంగా పెరుగుతుంది.ఈ కార్యక్రమంలో రైతులు ఐసీఆర్పీ ఎం. సుభద్ర సహా పలువురు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను విధిగా వేయించాలి



గరుగుబిల్లి, ఆగస్టు 12, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మరియు విద్యా ర్థులకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ వేయించాలని పార్వతీపురం మన్యం జిల్లా డీ వార్మింగ్ డే కార్యక్రమం పరి శీలకులు మరియు రాష్ట్ర సలహాదా రులు డాక్టర్ కె కిరణ్ నాయక్ అన్నా రు.మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం డీ వార్మింగ్ డే కార్య క్రమమును పరిశీలించారు.ఈసంద ర్భంగా జాతీయ నులుపురుగుల దినోత్సవం కార్యక్రమానికి సంబం ధించి వైద్య సిబ్బంది మరియు అంగ న్వాడి వర్కర్లకు తగు సూచనలు సలహాలను అందజేశారు.అనంతరం జిల్లా పరిశీలకులు డాక్టర్ కె కిరణ్ నాయక్ మాట్లాడుతూ చేతులను సబ్బుతో శు భ్రపరుచుకుని ఆహార మును తీసుకోవడం వలన నులి పురుగుల నుంచి రక్షణ పొందవచ్చ న్నారు. అదేవిధంగా ఆహార పదా ర్థాలు తీసుకునే ముందు తరువాత చేతులు శుభ్రపరుచుకోవడం అల వాటుగా మారాలని సూచించారు. పిల్లల్లో నులిపురుగులు కారణముగా రక్తహీనత, పోషక లోపము, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారము, విరోచనాలు, బరువుతగ్గడం, వంటి సమస్యలు ప్రబలుతాయన్నారు.నులిపురుగుల ను నిర్మూలించేందుకు ఆల్బెండ జోల్ మాత్రలను తప్పక వేయించాలన్నా రు.ఒక సంవత్సరము నుండి 19 ఏళ్ల వరకు పిల్లలు మరియు విద్యార్థులు మాత్రలను తప్పక తీసుకోవాలన్నా రు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రఘు, మండల కేం ద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ వి చింతాడ ఉదయకుమారి, ఏ ఎన్ ఎం సుబ్బలక్ష్మి,అంగన్వాడి వర్కర్లు మరడాన కల్పన, ఎస్ లావణ్య,తది తరులు ఉన్నారు.

## శంబర పోలమాంబ దేవస్థానంకు ట్రస్టీ నియామకానికి దరఖాస్తుల స్వీకరణ: శ్రీనివాసరావు



మక్కువ , ఆగస్టు 12, మేజర్ న్యూస్: రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందన ఉత్తరాంధ్రల ఇలవేల్పు , పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానం నకు నూతన ట్రస్టీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ , హిందూ రిలీజియస్ దేవాలయాలు , దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం మెంబరు, సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు ధర్మకర్తల పదవికి దరఖాస్తుల కోరుతున్నట్టు ఆయన తెలిపారు. ఆ శక్త గల వ్యక్తులు దరఖాస్తు ఫారం లను దేవాలయ కార్యాలయంలో వచ్చి పొందవచ్చునని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి అనగా ఈనెల 11వ తేదీ నుండి పది రోజులు లోపు దరఖాస్తు ఫారం లు పూరించి అవసరమగు పత్రాలు జత చేసి పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామంలో గల శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయం కార్యనిర్వాహణ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు. ఈ కమిటీలో అర్చకనితో సహా 11 మంది సభ్యులు ఉంటారు. ఇందులో మస్ట్ గా బ్రాహ్మణ ఒకరుతో పాటు నాయికీ బ్రాహ్మణ ఒకరు ఉండాలి. ఎస్సీ ఎస్టీకి రెండు బీసీకి నాలుగు , మిగిలిన మూడు నెంబర్లలో ఎవరైనా ఉండవచ్చును. ఇందులో 50 శాతం మంది మహిళలు ఉండాలి. ఇందులో ఒకరిని చైర్మన్ గా మెంబర్లే సూచించాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా... నూతన ట్రస్ట్ కోసం అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నట్టు శంబరలో మంత్రికి సన్నిహిత వర్గం ఇప్పటికే ప్రచారం చేసుకోవడం విశేషం.

## 13,14,15 తేదీల్లో ఇంటింటా జాతీయ జెండా





హిరమండలం, ఆగస్టు 12, మేజర్న్యూస్: కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఐక్యతను చాటేందుకు ఈనెల 13,14,15 తేదీల్లో ఇళ్ళు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో జెండాలు ఎగురవేయాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి కేశవ రావు కోరారు. మంగళవారం తిరంగాయాత్ర కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా పై గౌరవ భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండా లను చేతబూని హిరమండలం ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ ఎం మాట్లాడుతూ..ఇంటింటా జాతీయ జెండా పేరిట సాగుతున్న ఈ కార్యక్రమం ప్రధాన మంత్రి మానస పుత్రిక అని, మనమందరం దేశ భక్తితో కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మన రాష్ట్రం వారే కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మండల బిజేపి అధ్యక్షులు ఆర్ ఢిల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి. సూర్యనారాయణ, ఈ.నారాయణరావు, ఎ.ఉమా మహేశ్వరరావు,బి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

## - పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

## - ఘనంగా అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ



**పలాస, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చే అన్నదాతలకు అండక నిలవడమే ఓటమి ప్రభుత్వ ధ్యేయం అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాటను కట్టుబడి రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులను జమ చేయడం జరిగిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష




అన్నారు.అన్నదాత సుఖీభవ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా పలాస టీడీపీ కార్యాలయం నుంచి కాశీబుగ్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవున భారీగా ట్రాక్టర్లు,బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో రైతులను ఉద్దేశించి శిరీష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల కోసమే పనిచేస్తుందని చెప్పడానికి అన్నదాత సుఖీభవ పథకమే నిదర్శనమన్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా తొలుత పింఛన్లు నగదు పెంచామని, విద్యార్థులకు తల్లికి వందనం కార్యక్రమం ద్వారా వారి తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేసామని చెప్పారు.ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో మొదటి విడతగా 7 వేలు రూపాయలు జమ చేసామన్నారు.ఆగస్టు 15 వ తేదీ నుంచి మహిళలకు రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికెళ్లినా ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హిట్ అవ్వగా,ప్రతిపక్షాలన్నీ ఈ పథకాలు చూసి ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వైసీపీ నాయకులకు కనిపించడం లేదని,మొత్తం రైతులందరికీ ఏడాదికి 20 వేలు రూపాయలు నగదు వారి ఖాతాల్లో మూడు విడతలుగా జమ చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభించి ఆమె స్వయంగా ట్రాక్టర్ నడిపి కార్యకర్తలు,నాయకుల్లో ఉత్సాహాన్ని నింపారు.కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, రాష్ట్ర బిసిసెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్,ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,పీరుకట్ల విఠల్ రావు, గాలి కృ ష్ణారావు,గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్,బడ్డ నాగరాజు, ఎం.నరేంద్ర(చిన్ని),టంకాల రవి శంకర్ గుప్తా, జోగ మల్లి, కొత్త సత్యం, ఎ.రామకృష్ణ, కొరికాన శంకర్,సవర రాంబాబు తోపాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డు నులి పురుగులు మందు పంపిణీ

## - కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డులో ఆగస్టు 12 జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా అన్న క్యాంటీన్ దగ్గర అంగన్వాడి కేంద్రంలో వరల్డ్ విజన్ ఎంపీపీ స్కూల్ వద్ద , ఆరిలోవ కాలనీ దగ్గర గల ఎంపీపీ స్కూల్లో పిల్లలకు అలజండోల్ 400 మీగ్రాటాబ్లెట్లను వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ గారు పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నులిపురుగులు ఉండే రక్షణకు పిల్లలుచేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని మంచి నీటిని త్రాగాలని పిల్లలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మహిళా పోలీసులు, స్థానిక నాయకులు వడిసెల శ్రీను,మని, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో ఉన్నా అక్రమ నిర్మాణానికి అడ్డగోలుగా ఇంటి పన్ను ఇచ్చిన కృష్ణాపురం సెక్రటరీ




**పద్మనాభం, ఆగష్టు 12, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో కృష్ణాపురం గ్రామానికి చెందిన ఓ లబ్ధిదారునికి కేటాయించిన స్థలంలో కాకుండా ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న స్థలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పట్టాపై నెంబర్ మార్చి అక్రమ నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వం కేటాయించింది 56వ నంబరు ఇంటి స్థలం అయితే అక్రమ నిర్మాణదారుడు 276గా ప్రభుత్వ ఖాళీ స్థలంలో వేరొక పట్టాన్ని తయారుచేసి అక్రమ నిర్మాణం చేసినట్లు అప్పటి గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గుర్తించి అక్రమ నిర్మాణ స్థలానికి జియో టాకింగ్ గాని, ప్రభుత్వ బిల్లు ఆపివేశారు. అప్పటి పంచాయతీ సెక్రెటరీ ఇది అక్రమ నిర్మాణం కాబట్టి ఇంటి పన్ను ఇవ్వలేమని తేల్చి చెప్పేశారు. దీనిపై స్థానిక వాస్తవ్యులు కంటుబోతు సత్యవతి కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయగా ఆయన ఈ సమస్యను 105 రోజుల్లో పరిష్కరిస్తామని లికిత పూర్వకంగా ఇవ్వడం జరిగినది. ఈ విషయమై మండల రెవెన్యూ వారు విచారణ చేస్తూ ఉన్న సమయంలో , ప్రస్తుత సెక్రటరీ అడ్డగోలుగా ఇంటి పన్ను ఇవ్వడం జరిగినది .గ్రీవెన్స్ లో ఉన్న ఇంటికి ఇంటి పన్ను ఎలా ఇస్తారు అని అడగగా ఆమె నోటికి వచ్చిన సమాధానంతో దాటవేశారు.ఇంటి పన్ను ఇవ్వడమే కాక కరెంట్ మీటర్ పెట్టుకోవడానికి కూడా నో అబ్జెక్షన్ ఇంటి పన్ను ఇవ్వడమే కాక కరెంటు మీటర్ పెట్టుకోవడానికి కూడా నో అబ్జెక్షన్ పత్రం కూడా ఇవ్వడం జరిగినది .దీనిపై సెక్రటరీని అడగగా ఇస్తే ఇస్తాను మీకెందుకులే అనే విధంగా సమాధానం చెబుతూ దాటవేశారు. ఎటువంటి అనుమతులు లేని ప్రభుత్వ స్థలములో అక్రమ నిర్మాణాలు జరిగిని వాటికి అడ్డగోలుగా ఇంటి పన్నులు కరెంటు మీటర్లు ఇవ్వడం వల్ల మరింతమంది అక్రమదారులు అడ్డగోలుగా ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపట్టి, వాటిని తమ సొంతం చేసుకొని అమ్మకాలు చేపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

# ర్యాగింగ్‌కు యువత దూరంగా ఉండాలి

## - ర్యాగింగ్ రహితంగా ఏయును నిలపాలి

## - ర్యాగింగ్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ర్యాలీ







**విశాఖపట్నం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్:** యువత ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ సూచించారు. ఈరోజు ఉదయం ఏయు పరిపాలన భవనం నుంచి ఇంజనీరింగ్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాగింగ్ నిషేధంపై అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి వి.సి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక పాల్పడితే తీవ్ర పరిణామాలను, శిక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. యువత సామరస్యంగా మెలగాలని సూచించారు . ఎవరు రాకింగ్ కి పాల్పడవద్దని, తమ పూర్తి సమయాన్ని జ్ఞానాన్ని పొందడానికి వెచ్చించాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. కొత్తగా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అవసరమైన మార్గ నిర్దేశాన్ని అందించాలని చెప్పారు. ర్యాగింగ్ పాల్పడితే శిక్షించడానికి కఠినమైన చట్టాలు ఉన్నాయని విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ర్యాగింగ్ కు పాల్పడకుండా విద్యార్థులు తగిన అవగాహన, చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టర్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు, ప్రిన్సిపాల్ కె. సీతామాణిక్యం, ఆచార్య జి. గిరిజ శంకర్, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్.హరినాథ్, అసోసియేట్ డీన్ ఆచార్య ఎ. మేరీ సౌజన్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డి. సింహాచలం, ఎన్.సి.సి సమన్వయకర్త ఆచార్య ఎన్.ఎం.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ర్యాగింగ్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ ఏయూ పరిపాలన భవనం నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ గా ఏ.యూ ఇంజనీరింగ్ కళాశాల వరకు వెళ్లారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జీ శశిభూషణరావు, నోడల్ ఆఫీసర్ ఆచార్య వజీర్ మహమ్మద్, ఆచార్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.